ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office: Three Lines—72126
Phone: Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి



పంచుటి: 16 పంచిక 45 * సికిందరాబాద్ 16-11-1975 ఆదివారం * 8 పేజీలు 25 పైసలు

జాతిప్రయోజనాలకై కార్మికులు ద్రవ్య సంబంధమైన కోర్కెలు తగ్గించుకోవాలి

ఐ.ఎన్.టి.యు.సి. 56వ మహాసభను ప్రారంభిస్తూ ప్రధాని ఇందిర ఉద్బోధ

నష్టపడుతున్న సంస్థ బోనస్ చెల్లించే పద్ధతి ప్రపంచంలో మరెక్కడా లేదని వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15 (యు.ఎన్.ఐ,పి.టి.ఐ)

జాతి ప్రయోజనాల దృష్ట్యా కార్మికులు ద్రవ్యసంబంధమైన కోర్కెలు తగ్గించుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉద్బోధించారు.

కార్మికుల వేతనాలు ఇతర అలవెన్సులు మొదలైనవి. పెంచాలని కోరేటప్పుడు శేషం వర్గప్రయోజనాలనే కాక జాతీయ ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని. రెండింటికీ మధ్య సమన్వయ సాధనకు ప్రయత్నించాలని ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీ హితవు చెప్పారు.

ఐ. ఎన్. టి. యు. సి. మహాసభలను ప్రారంభిస్తూ దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను కార్మికవర్గం అవగాహన చేసుకోవాలని ఆమె అన్నారు. జాతిమను గడపుస్థిరంకాకపోతే మీరు సాధించుకొన్న హక్కులు మాత్రం ఎక్కడ నిలుస్తాయని ఆమె ప్రశ్నించారు.

"ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయలేక, ద్రవ్యోల్బణం పెచ్చు పెరిగిపోతుంటే, బోనస్, వేతనాలు పెరిగి మాత్రం ఏమి లాభం?" అని ఆమె ప్రశ్నించారు.

బోనస్‌ను ఉత్పత్తికి ముడిపెడుతూ రూపొందించిన నూతన విధానాన్ని గూర్చి ప్రస్తావిస్తూ నష్టం వస్తున్నా కూడా బోనస్ చెల్లించే పద్ధతి ఇండియాలో తప్ప మరెక్కడా లేదని ఆమె అన్నారు. ఈ పద్ధతి పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేయడం లేదన్నారు. కార్మికులు మేలు చేయాలని ప్రభుత్వం గైకొన్న కొన్ని చర్యలు దీర్ఘకాలికంగా కార్మికులకు ప్రయోజనాలు చేకూర్చలేకపోయాయని ఆమె అన్నారు.

సంక్లిష్ట, సంక్షుభిత సమయాలలో కార్మికవర్గం నిర్వహిస్తున్న భూమికను ఆమె ప్రశంసించారు.

ఇతర వర్గాల అవసరాలను కార్మికులు ఒక వర్గంగా అలక్ష్యంచేయగలరా? అని ప్రశ్నించుకొని, దానిపై వారేకూలంకషంగా ఆలోచన చేయాలని శ్రీమతి గాంధీ అన్నారు.

ఎవరిమట్టుకువారు తమ వర్గ ప్రయోజనాలకోసం పోరాటం సాగిస్తే, దేశంలో అది అనైక్యతకు అరాచకానికే దారి తీస్తుందని ఆమె అన్నారు.

ప్రావిడెంట్‌ఫండ్ మొత్తాలను ఇతర ప్రయోజనాలకోసం వినియోగించిన సందర్భాలు, అనవసరంగా లే ఆఫ్‌లు, లాక్‌ఔట్‌లు ప్రకటించిన సందర్భాలు లేకపోలేదని, వాటిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించగలదని ఆమె అన్నారు.

ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి శ్రీ రామానుజం స్వాగతం చెబుతూ ఇటీవల బోనస్ విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ కార్మికులకు ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు.

హెచ్చుబోనస్‌ను సాధించుకొనడానికై ఉత్పత్తులను పెంచడానికి కార్మికులు సంసిద్ధులై ప్రకటిస్తున్నారని శ్రీ రామమూర్తి అన్నారు.

ఇటీవల విడుదలచేసిన బోనస్ ఆర్డినెన్స్‌లో బోనస్‌ను ఉత్పత్తిలోలేక ఉత్పాదన శక్తికో ముడిపెట్టడం కార్మికులకు, పరిశ్రమలకు, దేశానికి ప్రయోజనాన్ని కలిగించేదేనని ఆయన అన్నారు.

ఈ సదస్సు ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ బి. భగవతి అధ్యక్షతవహించారు. ఆయన ప్రసంగిస్తూ పరిశ్రమల యజమానులు లాకౌట్‌లూ లే ఆఫ్‌లూ రిట్రెంచ్‌మెంట్‌లకు పాల్పడకుండా ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ జారీచేయడం అవసరమని అన్నారు.

జాతీయవేతన విధానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదననుగురించి శ్రీ భగవతి ప్రసంగిస్తూ ఈ విధానం నిర్ణయంలో వేతనాలు వస్తువుల ధరలను సమగ్రంగా పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

కనీసవేతనాన్ని గరిష్టవేతనాన్ని నిర్ణయించి కార్మికులకందరికీ అవసరాలకు చాలినంత వేతనంలభించేట్టు చూడాలని పట్టణప్రాంతాల్లోనేగాక, గ్రామప్రాంతాలలోని కార్మికులకు కూడాఅవసరాలమేరకు కనీసవేతనాలు లభించేట్టు చూడాలని అన్నారు.

కార్యవర్గతీర్మానం

ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. భగవతి అధ్యక్షత వహించారు.

బోనస్ ఆర్డినెన్స్, వారానికి ఏడు రోజుల పని, యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం, గ్రామీణ కూలీల సమస్యలు మొదలైన అంశాలపై ఈసమావేశం తీర్మానాలను ఆమోదించింది. జాతీయ పరిస్థితిపై నాలుగుపేజీల తీర్మానాన్ని విలయంగా చేసుకున్నారు.

(మిగతా 2వ పేజీలో)

నమిబియానుండి దక్షిణాఫ్రికా వైదొలగాలని విజ్ఞప్తి

సమితిలో తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 15

నమిబియా నుండి దక్షిణాఫ్రికావెంటనే వైదొలగాలని కోరుతూ నిన్న ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమితి సర్వ ప్రతినిధి సభ తర్కరహితం నంపం ఆమోదించింది.

ఈతీర్మానాన్ని సమర్థిస్తూ 114 దేశాలు ఓటు చేయగా ప్రతికూలంగా ఎవ్వరూ ఓటు చేయలేదు. అయితే బెల్జియం, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, బ్రిటన్, అమెరికా, ఉరుగ్వేలు మాత్రం వోటింగ్‌లో పాల్గొనలేదు.

జె.పి. కులాసాగా ఉన్నట్టుగోరేప్రకటన

చండీగఢ్, నవంబర్ 15 (పి.టి.ఐ.)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కులాసాగా ఉన్నారని ఆయనను మొదటినుండి పీడిస్తున్న జబ్బులు, అస్థి ఉన్నాయని కొన్ని రోజులలో ఆయన కోలుకొని మామూలు పరిస్థితికి రాగలరని పోవలిస్టు నాయకుడు శ్రీ ఎస్.ఎం. గోరే ఎం.పి. పేర్కొన్నారు.

శ్రీ జయప్రకాశ్‌ను కలుసుకున్న తారిలో శ్రీ గంగాశరణ్ సిన్హా సర్వోదయ ఉద్యమానికి చెందిన ఇరువర్గాలవారూ ఉన్నారు.

సహారానుండిఫిబ్రవరి28న స్పెయిన్ ఉపసంహరణ

మాడ్రిడ్, నవంబర్ 15 (రాయిటర్)

స్పెయిన్, మొరాకో, మారిటోరియా దేశాలమధ్య స్పానిష్ సహారా వివాదంపై అంగీకారం కుదిరింది. మొరాకో, మారిటానియా కలసి ఏర్పాటుచేసే తాత్కాలిక ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించి వచ్చేఫిబ్రవరి 28వతేదీన స్పెయిన్‌వశ్యమవు సహారా భూభాగంనుండి వైదొలగుతుందని స్పెయిన్ సమాచారశాఖ మంత్రి లియోన్ హెర్రర్ ఎస్టెబెన్ నిన్నఇక్కడ చెప్పారు.

గత మూడు రోజులుగా స్పెయిన్, మొరాకో, మారిటానియా దేశాల మధ్య ఇక్కడ జరుగుతున్న సంప్రతింపులు సంతృప్తికరమైన ఫలితాలుసాధించినట్లు ఒక సంయుక్త ప్రకటనలో వివరించారు. అనంతరం ఎస్టెబెన్ పత్రికాగోష్ఠిలో ప్రసంగించారు.

సహారా భూభాగం నుండి పూర్తిగా వైదొలగేవరకూ (ఫిబ్రవరి 28వ తేదీ వరకూ) మొరాకో, మారిటోనియా దేశాలతో ఏర్పాటుచేసే తాత్కాలిక ప్రభుత్వంలో స్పెయిన్ కూడా కొనసాగుతుందని ఆయన పత్రికీకరించారు.

అల్జీరియాతో స్పెయిన్ చర్చలు జరపలేదని కూడా ఆయన విశదపరచారు.

అల్జీరియా తిరస్కృతి

స్పెయిన్, మొరాకో, మారిటోరియా మధ్య కుదిరిన అంగీకారాన్ని అల్జీరియా నేడు తిరస్కరించింది.

ఈ వివాదంలో తన జోక్యం లేనిదే కుదిరిన ఎట్టి పరిష్కారమయినా తనకు అంగీకారయోగ్యంకాదని అల్జీరియా స్పష్టపరచింది.

COLLEGE OF
TECHNOLOGY & ENGINEERING

Opp IITownPolice stn., Dabagardens, VISAKHAPATNAM-4. | Opp.KammaHostel, Governorpet, VIJAYAWADA-2. | 110, S. D. Road, Paradise X Roads, SECUNDERABAD-3.

ఈ దిగువ ఇంజనీరింగ్ డిప్లమాలకు మరియు డిగ్రీలకు

ఉద్యోగులకు, నిరుద్యోగులకు, Postal/Personal శిక్షణ పొందుటకు ప్రవేశము కలదు. ప్రాస్పెక్టస్ వెల రు. 4/- నగదు లేక M. O. ద్వారా.

1. A. M. I.E. 2. A.M.I.E.T.E. (ఎలక్ట్రానిక్స్)
3. A.M.Ae.S.I. (ఏరోనాటికల్) 4. A. M. I. I. Chem. E. (కెమికల్)
5. I. E. R. E. (U. K) 6. A. M. I. A. E. (ఆటోమొబైల్)
7. L.C.E.,L.M.E.,L.E.E. & L.E.C.E. :- (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)

ప్రవేశ అర్హత:- మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి. యస్ సి. ఇంజనీరింగ్ డిప్లొమా. మెట్రిక్ కానివారు దిగువ కోర్సులకు అర్హులు.

8. Automobile Mechanic 9. Refrigeration & Air-Conditioning 10. Draughtsman 11. I.T.I. Standard (a) ఆటోసర్వీసింగ్ (b) కార్పెంటరీ (c) వెల్డింగ్ (d) ఎలక్ట్రికల్ వైరింగ్

సౌకర్యములు:- లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి.

ప్రిన్సిపాల్ B. N. REDDY, B.E.M.I.E.(I). రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (పి. డబ్ల్యు. డి.)

చైనా అనుసరిస్తున్న ద్వంద్వ విధానం

ప్రధాని విమర్శ

లండన్, నవంబర్ 15 (పి.టి.ఐ)

చైనా ఒకవైపున తన ప్రాబల్యాన్ని పెంచుకోవాలని ప్రయత్నిస్తూ మరోవైపున రష్యా తమపైన దాడిచేస్తుందేమోనని కలవరపడుతూ ఉంటున్నదనీ, ఇలా చైనా ప్రభుత్వం ద్వంద్వ విధానాన్ని అనుసరిస్తున్నదనీ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల బ్రిటిష్ పార్లమెంటు సభ్యురాలు మారిస్ ఎడిలిమాన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అడిగిన ప్రశ్నకు జవాబిస్తూచెప్పారు. ఈ ఇంటర్వ్యూ వివరాలు లండన్ టైమ్స్ పత్రిక నేడు ప్రచురించినది.

దామెరవద్ద లారీ బస్సు ఢీకొనగా ఇద్దరి మృతి

వరంగల్, నవంబర్ 15 (యు.ఎన్.ఐ)

వరంగల్‌కు 20కిలోమీటర్ల దూరంలో గల దామెర గ్రామంవద్ద మొన్న గురువారంనాడు ఆర్. టి. సి. బస్సు, లారీ ఢీకొనగా ఇద్దరు మరణించారు.

నేరుగారిక్రూట్ చేసేఉద్యోగాలు షెడ్యూల్డు, వెనుకబడిన తరగతులకు ప్రత్యేకింపు

హైదరాబాద్, నవంబర్ 15(యు.ఎన్.ఐ)

రిజర్వేషన్ల పరిధినుండి తప్పించిన కొన్ని ప్రత్యేకతరహా ఉద్యోగాలు మినహా నేరుగా రిక్రూట్‌చేసే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలన్నింటినీ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డుతెగలు, వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేకించి కేటాయిస్తూ(రిజర్వేషన్) రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వు సెప్టెంబరే అమలులోకి వచ్చింది. ఇకనుండికళాశాలలప్రిన్సిపాల్స్, శాఖాధిపతులు కీలెర్పిఉద్యోగాలువంటి అత్యున్నతస్థాయి ఉద్యోగాలను మాత్రమే రిజర్వేషన్ల పరిధినుండి మినహాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వ ఉద్యోగాలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డుతెగలు, వెనుకబడిన తరగతులవారికి ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలుపర్యవలలో ఇదిఒకటి. ఈ మేరకు ప్రభుత్వం నేడిక్కడ ఒక ప్రకటనను విడుదలచేసింది.

షెడ్యూల్డుకులాలతరగతులవారికిఉద్యోగాల రియాయితుకంటే రక్షణ కల్పించే దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం గత ఆగస్టులో ఈ మేరకు ఒక ఉత్తరువు జారీచేసింది. ఈఉత్తర్వులో షెడ్యూల్డుకులాలు షెడ్యూలు తరగతులవారికి ప్రత్యేకించినఉద్యోగాలలో ఇతర కులాలవారిని నియమించరాదని, ఒక వేళ షెడ్యూల్డుకులాల అభ్యర్థులు లేనిచో ఆ ఉద్యోగాలఖాళీ మరుసటి సంవత్సరంకు వాయిదావేయాలని పేర్కొన్నారు.

షెడ్యూల్డుకులాలతరగతులఅభ్యర్థులకు ప్రత్యేకంగా కేంద్ర ఎంప్లాయ్‌మెంటుఎక్స్ఛేంజిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

అంతేకాక ఈ ఉత్తరువు బిచ్చితంగా అమలు జరిపేందుకు రాష్ట్రస్థాయిలో ఇద్దరు అసిస్టెంటు కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

రాష్ట్రంలో మహిళా ఖైదీల శిక్ష తగ్గింపు

హైదరాబాద్, నవంబర్ 15 (పి.టి.ఐ)

రాష్ట్రంలో సివిల్ కోర్టులు విధించిన జైలు శిక్ష అనుభవిస్తున్న మహిళల శిక్ష తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినది. ఇంతవరకు అనుభవించిన కారాగారవాసంలో ప్రతి పదిహేను రోజులకు ఒక రోజు వంతున శిక్ష తగ్గిస్తారు.

ఈయేడాది అంతర్జాతీయ మహిళాసంవత్సర ఉత్సవాలు జరుపుకుంటున్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నదని ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలోని కోర్టులు విధించిన శిక్ష మేరకు రాష్ట్రేతర ప్రాంతాలలో జైలుశిక్ష అనుభవిస్తున్న వారికి కూడా ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి.

అయితే రాష్ట్రేతర ప్రాంతంలోని కోర్టుల శిక్షకు గురియైన ఖైదీలు, భారత శిక్షాస్మృతిలోని 120బి, 121 నుండి 130, 359 నుండి 377, 395 నుండి402 వరకుగల చెప్పబడ్డ శిక్షలనుభవిస్తున్న వారు, కేంద్ర ఉత్తర్వుల ఉల్లంఘన క్రింద శిక్ష అనుభవిస్తున్నవారికి ఇవి వర్తించవు.

బస్సు, జీపుఢీకొనగా ముగ్గురి మృతి

మల్కాపురం, నవంబర్ 15 (పి. టి. ఐ.)

ఇక్కడికి సరిలెకిలోమీటర్ల దూరంలోగల అనమంగడ్‌వద్ద నేడు ఒక జీపు, కేరళ ఆర్. టి. సి. బస్సు ఢీకొనగా ముగ్గురు మరణించారు.

ఎయిర్ లైన్స్ సిబ్బందికి డి.ఏ. హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబర్ 15(యు.ఎన్.ఐ)

ఇండియన్ ఎయిర్ లైన్స్ యాజమాన్యం తమఉద్యోగులకు అదనపుకరువుభత్యాన్ని హెచ్చించింది. ఇంటిఅద్దె అలవెన్సుకూడా పెంచనున్నట్లు ప్రకటించింది. ఐతే సిబ్బంది శిక్షణ ఇంటి కిరాయి రద్దీభత్యాలను రాజీనామా చేయవలసి ఉంటుంది.

జీతంలో 15 శాతం ఇంటి అద్దె అలవెన్సు ఇస్తారు. ఉద్యోగులకు అందే కనీస ఇంటి అద్దె అలవెన్సు 30 రూపాయలు. అదనపు కరువుభత్యాన్ని జీవన వ్యయ సూచిలో కలిపారు. ఇందువల్ల ఉద్యోగులకు అదనపుకరువుభత్యం 85 రూపాయల దాకా పెరిగింది.

కిసింజర్‌పై ధిక్కార తీర్మానం

వాషింగ్టన్, నవంబర్ 15 (రాయిటర్)

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్‌పై అమెరికా కాంగ్రెస్ (అమెరికన్ పార్లమెంటు) హక్కులధిక్కరణ తీర్మానాన్ని తీసుకురావాలని కాంగ్రెస్ సలహాకమిటీనిర్ణయించింది. కాంగ్రెస్‌కు అవసరమైన రహస్య పత్రాలను అందించడంలో విఫలమయినందున కిసింజర్‌పై కమిటీ ఈ నిర్ణయం గైకొంది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి రేపు నగరంలో అఖండ స్వాగత సన్నాహాలు

హైదరాబాద్, నవంబర్ 15 (పి. టి. ఐ)

అత్యవర పరిస్థితి ప్రకటించిన తర్వాత మొదటిసారిగా ఇక్కడికి ఈనెల 17సోమవారంనాడు వస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అఖండ స్వాగత మివ్వడానికి భారీ యెత్తున సన్నాహాలు సాగుతున్నాయి

బేగంపేట విమానాశ్రయంవద్ద గొప్ప స్వాగతం ఏర్పాటు చేస్తున్నారు. ఆరోజే బహిరంగసభ మహిళా సమావేశంలో ఆమె ప్రసంగిస్తారు. ఆమె వెళ్ళేరోడ్డు కిరువైపులా జనం వేలాది సంఖ్యలోచేరి తమ ప్రియతమ నాయకురాలికి స్వాగతం చెప్పారు.

ముఖ్యమైన రోడ్డుపైన అనేక స్వాగత ద్వారాలు నిర్మించారు.

హుసేన్‌సాగర్ చెరువుకట్టపై 25 ద్వారాలు నిర్మించారు. నగరమంతటా పెద్ద చోట్ల ప్రధానికి స్వాగతంతెలుపుతూ బేనర్లు కట్టారు.

ఆర్.టి.సి రాష్ట్రంలోని పెద్దపట్టణాలనుండి "ప్రధాని ప్రత్యేకబస్సులను" నడుపుతుంది. దక్షిణమధ్యరైల్వేకూడా ప్రత్యేక రైళ్ళు నడుపుతున్నది.

ఎల్‌బీస్టేడియంలో బహదూర్ స్టేడియంలో జరిగేబహిరంగసభకు వేలాది మంది హాజరుకావాలని అవకాశాలున్నాయి.

ఉదయం 10 గంటలకు బేగంపేటవిమానాశ్రయం చేరుకోగానే అక్కడినుండి నేరుగా సర్దార్ వల్లభభాయిపటేల్ నేషనల్ పోలీసు అకాడమీకివెళ్ళి అక్కడినూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు. స్వర్గీయ సరోజినీనాయుడుగృహం "గోల్డు కిషోర్జ్" భవనాన్ని కేంద్రయూనివర్సిటికి అప్పగిస్తారు. ఆకాశవాణి ప్రధానిప్రసంగాన్ని ప్రసారంచేయడమేగాక ప్రత్యక్ష వ్యాఖ్యానం చేయడానికి కూడా ఏర్పాటు చేస్తున్నది. సోమవారం ఉదయం 8-30 గంటలకు అన్నిసభలప్రత్యేక నివేదికను ప్రసారంచేస్తుంది.

ఒక్క జనగామనుండి 40 లారీలు, 10 ఆర్. టి. సి. లారీలు నిండుగా ప్రజలు ముఖ్యంగా మహిళలు తమప్రియతమ ప్రధానిని సందర్శించడానికి వస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి చైర్మన్ శ్రీ ఎస్. యతిరాజారావు శ్రీమతి ఎస్. విమలాదేవి మాజీ ఎం. ఎల్. ఎ. ఒక ప్రకటనలో తెలిపారు.

రాళ్ళగుట్టవద్ద పోలీసులతో నక్సలైటుఘర్షణ

హైదరాబాద్, నవంబర్ 15(యు.ఎన్.ఐ)

ఖమ్మం జిల్లాలోని రాళ్ళగుట్టవద్ద అడవుల్లో మోహరించిన పోలీసులకు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిపినట్లు నిన్న అక్కడి పోలీసులు తెలియచేశారు. ఖాన్సిట్టర్, పిడేశాల్లో తయారయిన 38 తూటాలు, పెక్కు ఇతరవస్తువులను పిడిచిపెట్టి ఉగ్రవాదులు అడవుల్లోకి పారిపోయినట్లుకూడా పోలీసులు తెలియచేశారు.

12 వ తేదీ కృష్ణాజిల్లాలోని పులిగడ్డ వాస్తవ్యులు ఇద్దరు తమ స్వగ్రామానికి తిరిగి వస్తుండగా అయిదుగురు సాయుధ దుండగులు వారిపై కత్తులతో దాడిచేశారని ఈ సంఘటనలో ఒకవ్యక్తి చనిపోయాడని మరొక సమాచారంవల్ల తెలిసింది.

చెకోస్లవేకియా రక్షణమంత్రికి ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ, నవంబర్ 15 (పి. టి. ఐ)

దేశంలో వారం రోజుల పర్యటన తర్వాత చెకోస్లవేకియా రక్షణమంత్రి జనరల్ జంగ్‌మార్టిన్ డిజర్ నేడు ఢిల్లీనుండి ప్రేగ్ బయల్దేరారు.

ప్రధాని రాక సందర్భంగా ప్రత్యేక రైళ్లు

సికిందరాబాద్, నవంబర్ 15

ఈనెల 17 వ తేదీ సాయంత్రం లాల్ బహదూర్ స్టేడియంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగించే బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సౌకర్యంకోసం దక్షిణమధ్య రైల్వే జంటనగరాలలోకొన్ని లోకల్ స్పెషల్‌లనుప్రత్యేకంగా నడుపుతుంది.

ఈ ప్రత్యేక రైళ్ళు సికిందరాబాదు నుండి నాంపల్లి, లింగంపల్లినుండి నాంపల్లి వరకూ మామూలుకంటే కొచిగూడా మధ్య నడుస్తాయి. సికింద్రాబాదు నుండి ఒక ప్రత్యేక్ రైలు మధ్యాహ్నం 3.30 గంటలకు బయల్దేరి 4.05 కు నాంపల్లి చేరుతుంది.

లింగంపల్లి నుండి 2.45 కు ఒకరైలు బయలుదేరి నాంపల్లి 3.45 కు చేరుతుంది అలాగే 8.05 కు వేరొక రైలు పరకనామాలో బయలుదేరి 8.30 కి కాచిగూడా చేరుతుంది. ఈ మూడు రైళ్ళు మామూలుగా నడుస్తున్న అన్ని లోకల్ స్టేషన్లలోను ఆగుతాయి. ఈ ప్రత్యేక రైళ్ళతో పాటు మామూలుగా నాంపల్లి, కాచిగూడా వెళ్ళే అన్ని పాసింజర్ రైళ్ళకుఅదనంగా రెండు బోగీలను జతచేయడం జరుగుతుంది.

పదానంతర తిరుగుప్రయాణానికిగూడా వీలుగా సాయంత్రం 6.05 గంటలకు బయల్దేరే పూనా పాసింజర్‌లో అదనపు బోగీలను అతికిస్తారు. అలాగే 7 గంటల తరువాత సికింద్రాబాద్, పరకనామాలు పోవడానికి ప్రత్యేక రైళ్లు ఉంటాయి.

"దయ్యాలకొంప"నుండి దొంగరవాణా సరుకు జప్తు

న్యూఢిల్లీ, నవంబర్ 15 (హి.స)

కస్టమ్స్ అధికారులు బొంబాయిలోని అంధేరీ ప్రాంతంలోని ఒక "భూత్ బంగ్లా"నుండి 5లక్షల రూపాయల విలువగల దొంగరవాణా సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

ఈభవనం పేరు గంగాభవన్ ఈభవనంలో భూతాలు, దయ్యాలు నివసిస్తున్నాయని పుకార్లు పుట్టించి దొంగరవాణాదార్లు ఈ విలయంగా చేసుకున్నారు.

కస్టమ్స్ అధికారులు ఈభవనాన్ని సోదాచేయగా 5.16 లక్షల విలువగల విదేశీవస్త్రాలు పట్టుబడ్డాయి.

ఇదిగాక సముద్రతీరంలో పీటిలో దాచి వుంచిన లక్షపాతికవేలు జరీదుచేసే నైలాన్‌లేస్ రేకులనుకూడా అధికారులు పట్టుకున్నారు. సుమారు 17 రేకుచుట్టలు దొరికాయి. దీనిబరువు 1248 కిలోగ్రాములు.

మద్రాసులో అనేకదాడులు జరిపి చేతిగడియారాలు, కెమెరాలు, టెలిఫోను పరికరాలు పట్టుకున్నారు.

ఒకకేసులో శ్రీలంకనుండి వచ్చిన ఇద్దరు యాత్రికులను సోదాచేసి 6600 రూపాయలు జరీదుచేసే 16బంగారు నాణాలను స్వాధీనం చేసుకున్నారు.

కలకత్తాలో లక్షరూపాయలు విలువ చేసే నూలు, ఉన్ని వస్త్రాలను పట్టుకున్నారు.

భూసంస్కరణల అమలుకై హక్కుల రికార్డులు సిద్ధం చేయాలని కేంద్రం సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 15 (యుఎన్ ఐ)

భూసంస్కరణల సూత్రాలను మరింత సమర్థవంతం చేయడానికై భూమిలు యాజమాన్య హక్కులకు సంబంధించిన తాజా సమాచారాన్ని సేకరించి రికార్డులు సిద్ధం చేయాలని రాష్ట్రాలను కోరడం జరిగినది.

ప్రస్తుతం కొలు హక్కుల విషయంలో గల ఒప్పందాలన్ని లిఖిత పూర్వకంగా లేవు కాబట్టి భూసంస్కరణలు అమలు జరిపేముందు ఈ తాజా సమాచారం సేకరించి రికార్డులు సిద్ధం చేయవలసి, అవసరం ఏర్పడినది.

కౌలుదార్లలో అధిక సంఖ్యాకులవద్ద వ్రాత పూర్వకమైన రికార్డులేవీలేవు.

నూతన ఆర్థిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెక్కు రాష్ట్రాలు తాజా రికార్డులు తయారుచేసే కార్యక్రమాన్ని తమ వార్షిక ప్రణాళికలో చేర్చుకున్నాయి. ఈ విషయంలో కొన్ని రాష్ట్రాలలో గణనీయమైన కృషి జరిగినది.

అస్సాం, బీహార్, కర్ణాటక, కేరళ పశ్చిమ బెంగాల్‌లోను మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలలోను భూమిల సర్వేకార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో సగం పని పూర్తి అయినది. మిగిలిన పని రెండేళ్ళలో పూర్తి కాగలదని భావిస్తున్నారు.

జమ్మూ, కాశ్మీర్‌లో పూర్తిగాను, మణిపూర్‌లోని పైదాన ప్రాంతాలలోను ఈ పని పూర్తి అయినది.

మధ్యప్రదేశ్‌లోని 1500 గ్రామాలలో భూమిల సర్వే పూర్తి అయినది. రెండు జిల్లాలలో భూమిల యాజమాన్య హక్కులకు సంబంధించిన రికార్డులుసిద్ధంచేసారు మరో కొమ్మిది జిల్లాలలో సిద్ధం చేస్తున్నారు.

తమిళనాడులో ఇదివరకే [illegible] సర్వే పూర్తి అయినప్పటికి కొత్త ప్రణాళిక ప్రకారం మళ్ళీ సర్వేజరుపుతారు. ఉత్తర ప్రదేశ్‌లో కూడా సర్వే కార్యక్రమం పూర్తి అయినది.

మేఘాలయ, నాగాలాండ్, మిజోరం భూములన్ని సమాజపరంగా ఉన్నాయి. వాటి విషయంలో కూడా అవసర తర్యాలు గైకొంటారు.

డాక్టర్లకు కొత్త నియమావళి

రాజమల్లు ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 15 (హి. వ.)

రాష్ట్రంలో గత ఒకటిన్నర శతాబ్దాలుగా అమలులో నున్న వైద్య నియమావళిలోను, వైద్య పాలనా వ్యవస్థలోను ప్రభుత్వం మౌలికమైన మార్పులు చేయవలసినదని ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లు నేడు ప్రకటించారు.

శ్రీ రాజమల్లు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, వైద్య నియమావళిలో చేయవలసినసవరణలగురించినివేదికను 15రోజులలో ప్రభుత్వానికి సమర్పించగలదని చెప్పారు.

ఒక శతాబ్దంకంటె పూర్వంనుండి అమలులో ఉన్న ఈనియమావళి సంక్షేమ పథకాలకు అడ్డు తగులుతున్నదని ఆయన అన్నారు.

కర్రీ మండలి గురించి ప్రస్తావిస్తూ మండలిలో కర్రీ చేసేవారిపై కేంద్ర ప్రభుత్వం కఠినచర్యలు తీసుకొనేందుకు చట్టంలో మార్పులు చేయాలని శ్రీ రాజమల్లు సూచించారు.

గ్రామీణ ప్రాంతాలలో మాతా శిశు సంరక్షణాలయాలు, ప్రసూతి కేంద్రాలు నిర్మించే పథకం ఉదాహరణగా పేర్కొనవచ్చని శ్రీ రాజమల్లు నేడు ప్రకటించారు.

పంచాంగం

ఆదివారం-నవంబరు 16

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షసనామసంవత్సర కార్తీక శుక్ల త్రయోదశీ రాత్రి గం. 12-45 నిలల వరకు తదుపరి చతుర్దశీ రేవతి మధ్యాహ్నం గం. 12-13 నిలల వరకు. తర్వాత అశ్వని వర్జ్యం లేదు.

దినమంతయూ సర్వసాధారణమగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, సెక్యులేషన్‌కూ, గృహ నవతియందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:-వెండిబంగారములు, స్టాకులు, షేర్లు ధరహెచ్చును. నూనెలూ, నూనెగింజలు, ప్రత్తి, జనపనార యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, నవంబర్ 16

స్పానిష్ సహారా

మొరాకో, స్పెయిన్, మౌరిటానియా ప్రభుత్వాలు కలిసి స్పానిష్ సహారా భవితవ్యం విషయంలో తాత్కాలికమైన ఒప్పందానికి వచ్చినరోజునే అల్జీరియా ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ ఆ ఒప్పందాన్ని తాము తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేసింది:- తనతో ప్రమేయం లేకండా ఆ మూడు దేశాలూ కుదుర్చుకున్న ఒప్పందం తన నను ఎట్టి విధంగానూ బంధించనేరదని చెప్పింది:- "ఖచ్చితంగా ఈ విషయం చెప్పవలసిన తరుణం ఆసన్నమైనది:- స్పానిష్ సహారా ప్రజలకున్న స్వయం నిర్ణయాధికారాన్ని కాదనేహక్కు ఎవరికీలేదు:- ఐక్యరాజ్యసమితి ప్రాథమిక సూత్రాలలో అదొకటి:- స్పానిష్ సహారా భవితవ్యంతో అల్జీరియా ప్రయోజనాలు ముడివడిఉన్నాయి:- ఆ విషయాన్ని మూడు రాజ్యాలూ నత్కుతించనంతవరకూ సమస్యకు పరిష్కారం ఉండబోదు" అంటూ అల్జీరియా చేసిన ప్రకటన ఈ వ్యవహారాన్ని ఇరకాటంలో పెట్టింది.

అల్జీరియా ప్రకటనలో కొంత సత్యం లేకపోలేదు - స్పెయిన్, మొరాకో, మౌరిటానియాదేశాలు క్రిందటి శుక్రవారంనాడుత్రైపాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నప్పుడు అల్జీరియాను విస్మరించడం విచారకరం:- స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ నుండి వెలువడిన అధికార ప్రకటనలోచర్చలు భద్రతా మండలి సలహాలకు అనుగుణంగానే జరిగినట్లుపేర్కొనబడింది:- ఒప్పందం కుదిరిన ప్రసక్తి ప్రకటనలో లేదుగాని స్పెయిన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వేరుగా మాట్లాడుతూ ఒప్పందం మీద పొడి సంతకాలు జరిగాయని నవంబరు 18 గాని 19న గాని ఒప్పందాన్ని బహిర్గతం చేస్తామనిఅన్నారు. స్పానిష్ సహారాను వలస పాలననుండి విడుదలచేస్తూ స్పెయిన్ పార్లమెంటుముందు ఒక చట్టం చేయాలట:- ఆ తర్వాత ఒప్పందం మీద సంతకాలు జరుగుతాయి:- అధికార ప్రతినిధివాదన ప్రకారం ఐక్యరాజ్యసమితి చార్టర్ ఆదేశాలప్రకారమే మూడు రాజ్యాల మధ్య ఒక అంగీకారం కుదిరింది.

అది రాజ్యత్రయవాదం. స్పానిష్ సహారా కేవలం ఒక రాజకీయ వివాదమూ లేదా ఒక భూప్రాంతానికి సంబంధించిన వివాదమూ అయితే ఇంత రగడ జరక్కపోవును:- వచ్చిన చిక్కేమిటంటే స్పానిష్ సహారాలో ఫాస్ఫేట్ నిక్షేపాలు (భాస్వరలవణాలు) బ్రహ్మాండంగా ఉన్నాయి:- వీటిని మొట్టమొదట 1963 లో కనుగొన్నారు:- అప్పటినుండి తీవ్రమైన పరిశోధనజరిగింది ఫాస్ఫేట్ నిక్షేపాలు ఏ మేరకు ఉన్నాయో 1968లో మదింపు వేశారు:- సుమారు వందకోట్ల టన్నుల ఫాస్ఫేట్లు దొరకవచ్చునని అంచనా:- నాణ్యంలోకూడా అవిఎంతో శ్రేష్ఠమైనవని తెలిసింది. ఫాస్ఫేట్ నిక్షేపాలు విస్తారంగా ఉన్న దేశాలలోఅమెరికాది ప్రథమ స్థానం:- మొరాకోది ద్వితీయ స్థానం:- స్పానిష్ సహారానిక్షేపాలమీదకూడా ఇప్పుడు ఆధిపత్యం వస్తే మొరాకోది ప్రథమ స్థానమవుతుంది:- అప్పుడు ఆ ముడి పదార్థం ధరను ఎలాపడితే అలా పెంచి మొరాకో శాసించగలదు:- అంతేగాక తన దేశంలోని ఒకకోటి 60 లక్షల ప్రజలకు నూతన ఉపాధి అవకాశాలను కల్పించగలదు:- ఫాస్ఫేట్ లభ్యమయ్యే ప్రాంతంలో కొంతభాగాన్ని మౌరిటానియా తన ఆధీనంలోకి తీసుకుంటే తానుకూడా విపరీతమైన లాభం పొందగలదు:- ఈ విధంగా మూడు దేశాలూ లాలూచీపడితాముమాత్రమే ప్రయోజనాన్ని పొంది అల్జీరియానుదూరంగా ఉంచాలనుకుంటే అదికుదిరే వ్యవహారం కాదు:- చారిత్రకంగానూ భౌగోళికంగానూ స్పానిష్ సహారాపై మొరాకోకు హక్కులున్నమాట నిజమే:- కాని ప్రస్తుతం అక్కడున్న సరిహద్దుల విషయంలో చారిత్రకాంశాలను త్రవ్వితోడడంవల్ల ప్రయోజనం లేదు:-ఎందువల్లనంటే శతాబ్దాల వలసపాలన ఫలితంగా ఆ సరిహద్దులు ఏర్పడ్డాయి:- వాటిని ఇప్పుడు చెరపివేయడం కుదురదు:- మొరాకో ప్రజల స్వయం నిర్ణయాధికార నినాదంకూడా పూర్తిగా ఆమోదయోగ్యం కాదు:- ఈ స్వయం నిర్ణయాధికార ఉద్యమాలు ఒకప్పుడు ఎంత హానికరమైనవో మనభారతదేశంలో మనకు అనుభవపూర్వకంగా తెలుసును:- స్పానిష్ సహారాలోని ప్రజలుఎన్నడో పూర్వకాలపు సరిహద్దులను తిరగవ్రాయాలంటే కుదరదు. ఈ సమస్యకు ప్రశాంతమైన పరిష్కారం కావాలంటే స్థానిక ప్రజల స్వయం పరిపాలనా ప్రతిపత్తిని గుర్తించడంతోపాటుస్పానిష్ సహారాతో అల్జీరియాకున్న సంబంధబాంధవ్యాలను కూడా గుర్తించాలి:-దాన్ని కూడా కూడగట్టుకుంటేతప్ప తక్కిన మూడు రాజ్యాలూ వ్యవహారాన్ని ఒక కొలిక్కి తీసుకురాలేవు:- పైగా అసంతృప్తి చెందిన అల్జీరియా మొత్తం వ్యవహారాన్ని మరింత సంక్లిష్టం చేసి సమస్యా పరిష్కారానికి అడ్డుపడవచ్చు.

ఆర్.టి.సి.కేంద్రంలో శిశు ప్రదర్శన

హైదరాబాద్, నవంబరు 15

ఆర్.టి.సి. శిశుసంరక్షణ కేంద్రంలో ఏర్పాటుచేసిన శిశు ప్రదర్శనలో 6 నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సుగల 40 మంది బాలలు పాల్గొన్నారు. ముగ్గురు ఆర్.టి.సి. లేడీ డాక్టర్లు శిశువులను పరీక్షించి బహుమతులు నిర్ణయించగా ప్రధాన అతిథి శ్రీమతి కీర్తి అజిత్‌సింగ్ బహుమతులు ఇచ్చారు.

ఆర్.టి.సి.లోపనిచేసేతల్లులుపుట్టిన పిల్లలు నాలుగు సంవత్సరాల క్రితం ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. తల్లులు తమ పిల్లలను ఈ కేంద్రంలో ఉంచి నిశ్చింతగా పనులు చేసుకోవచ్చును.

డాక్టర్ ప్రెబిష్‌కు నెహ్రూ అవార్డు

న్యూఢిల్లీ, నవంబరు 15 (పి.టి.ఐ.)

అంతర్జాతీయ అవగాహనను పెంపొందించడానికి ఇచ్చే జవహర్‌లాల్ నెహ్రూ అవార్డును 1974 సంవత్సరానికి డాక్టర్ రావుల్ ప్రెబిష్ (అర్జెంటినా) ఇచ్చారు.

అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి ప్రత్యేకంగా అంతర్జాతీయ వాణిజ్యం, వర్ధమాన దేశాల ఆర్థికవ్యవస్థలను అభివృద్ధి పరచే విషయంలో డాక్టర్ ప్రెబిష్ చేసిన కృషికి పరిగణనలో ఈ అవార్డును ఇచ్చారు.

ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శిగా వర్ధమాన దేశాల అభ్యున్నతికిగాను డాక్టర్ ప్రెబిష్ గణనీయమైన సేవ చేశారు.

ఈ అవార్డు నిర్ణేతల కమిటీ చైర్మెన్ ఉపరాష్ట్రపతి బి.డి. జట్టి నేడు ఈ నిర్ణయాన్ని పెల్లడి చేశారు.

బొంబాయి రేవు గిడ్డంగిలో మరో అగ్నిప్రమాదం

బొంబాయి, నవంబరు 15(పి.టి.ఐ)

బొంబాయి లేవుకువెంబడి ఇంచిరాడాక్స్ పరికల గిడ్డంగిలో తిరిగి నిన్న అగ్నిప్రమాదం సంభవించింది, అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు తగలలేదని ఎటువంటి అనిష్టమూ సంభవించలేదని రేవు ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత నెల రోజులలోను ఈ గిడ్డంగిలో అగ్నిప్రమాదం జరగడం ఇదిమూడోసారి. నెలలోజుల క్రితం ఇక్కడ సంభవించిన అగ్ని ప్రమాదంలో ఒకకోటి రూపాయల మేరకు నష్టం సంభవించింది. 15 దినాల క్రితం జరిగిన ప్రమాదంలోను, ఇప్పుడూ ఎలాంటి నష్టంసంభవించలేదు.

ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం

(1వ పేజీ తరువాయి)

నాన్ని కూడా సమావేశం ఆమోదించింది.

బోనస్ అంశాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించగలదన్న ఆశాభావాన్ని సమావేశం వ్యక్తపరిచింది. జాతీయ న్యాయ కార్మిక సలహాసంఘం ఆమోదించిన రక్షణల మేరకు వారం రోజుల పని దినాలకు, ఫ్యాక్టరీ ఇరవైనాలుగు గంటలు పనిచేయడానికి కార్మికులు స్వాధీనమైనంత పరకు సహకరించాలని సమావేశం అభిప్రాయపడింది.

యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడంవల్ల సమావేశం హర్షం ప్రకటించింది. ప్రధాని ఇరవై అంశాల పథకంలో చేర్చడం వలన యీ కార్యక్రమం కార్యరూపం పొందిందని సమావేశం పేర్కొన్నది. ఈ పథకం ఉత్పత్తి స్థాయిలోను, విక్రయ స్థాయిలోను అమలు చేయడానికి అన్ని అనుబంధ సంఘాలు కృషి చేయాలని సలహా ఇచ్చింది.

సుప్రీంకోర్టులో ప్రధాని విజయం సాధించినందుకు ఐఎన్‌టియుసి కార్యవర్గ సమావేశం ఆమెను అభినందించింది. శ్రీమతి ఇందిరాగాంధీ ఎడ ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ వర్గానికి ఉన్న విశ్వాసాన్ని సుప్రీంకోర్టు తీర్పు రెట్టింపుచేసిందని సమావేశం పేర్కొన్నది. బాలల దినోత్సవంనాడు నిన్న సమావేశమైన ఈ కార్యవర్గం నెహ్రూజీకి కూడా నివాళి అర్పించింది. భారత దేశాన్ని మతాతీత లౌకిక రాజ్యంగా, స్వతంత్ర ప్రజాస్వామికంగా రూపొందించాలని నెహ్రూ కన్నకలలను గ్రామీణ వర్గ ప్రజలను కష్టించి నిజం చేయాలని సమావేశం ఉద్బోధించింది.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నవంబరు 14న మెట్రోలో ఆర్. టి. సి. బస్సు స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఆయన ప్రక్కన ఆర్. టి. సి చైర్మెన్ శ్రీ పి. సర్దింగారావు, మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ఎడమవైపు శ్రీ అజిత్‌సింగ్, శ్రీ భోజారెడ్డి, శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి ఉన్నారు.

ఆర్థిక రంగంలో ఆంక్షలు సడలించే ప్రసక్తిలేదు

కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

మద్రాస్, నవంబర్ 15 (యు.ఎన్.ఐ)

ఆర్థిక, వ్యవసాయరంగాలలో విధించిన ఆంక్షలను తొందరపడి సడలించే ప్రసక్తి లేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

నేడిక్కడ రాజభవన్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పైవిధంగా ప్రకటించారు.

తొందరపాటు చర్యలవల్ల, ధరల రంగంలో ప్రస్తుతం ఏర్పడిన సానుకూల పరిస్థితి ఎదురుతిరిగే ప్రమాదమున్నదని ఆయన హెచ్చరించారు. దేశ ఆర్థిక పరిస్థితి గురించి పూర్తి అవగాహన ఏర్పడిన బదులే ప్రభుత్వం పెక్కు ఆర్థిక కార్యక్రమాలను ప్రకటించినదని ఆయన అన్నారు.

సాధారణ ఆర్థిక పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ, దేశంలో ఇంధనం, ముడి పదార్థాలు సంతృప్తికరంగా లభిస్తున్నాయి రవాణా సంబంధమైన సమస్యలు తొలగిపోయాయి. ఖరీఫ్‌పంట పరిణామాలు జనవరిలో చేతికందుతాయనిఆయన అన్నారు.

బట్టలు, ఉచితంగా తోళ్లు, ఇంజనీరింగ్ పరికరాలవంటి వస్తువుల ఎగుమతి బాగా సాగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

తమిళనాడుపట్ల వివక్షత చూపలేదని స్పష్టీకరణ

కరువు నివారణ కార్యక్రమం క్రింద అందజేసే సహాయం విషయంలో తమిళనాడుపట్ల కేంద్రం ఎలాంటి వివక్షతను చూపలేదని ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు.

కరువువివారణ కార్యక్రమాలకు సహాయం అందజేయడంలో దేశపంతటికీకూడా ఒకే సూత్రాన్ని పాటిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు అందజేసినసహాయమే తమిళనాడుకు కూడా లభించినదని ఆయన అన్నారు.

ఇండియన్ బ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ కృష్ణస్వామి పిళ్లాయి శతజయంతి ఉత్సవాలను ఇక్కడి బ్యాంకు ఆవరణలో శ్రీ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు.

అంబికాసోని నియామకం పట్ల హర్షం

హైదరాబాద్, నవంబరు 15

అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీమతి అంబికాసోని ఎన్నికైనందుకు నగర యువజన కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ పి. ఎస్.నారాయణయాదవ్ హర్షం ప్రకటించారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమం చిత్తశుద్ధితో అమలు చేసేందుకు వీలుగా దేశంలోని యువజన కాంగ్రెస్ సంఘాలన్నీ పునర్వ్యవస్థీకరించాలని శ్రీయాదవ్ ఆమెకు విజ్ఞప్తి చేశారు.

ప్రతి సమితిలో లైబ్రరీ స్థాపనకు ప్రభుత్వం యోచన

హైదరాబాద్, నవంబర్ 15

ప్రతి పంచాయతీ సమితిలోనూ ఒక్కొక్క గ్రంథాలయం చొప్పున నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడ చెప్పారు.

కేంద్ర జాతీయ గ్రంథాలయ వారోత్సవాలని స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో నిన్న ప్రారంభోత్సవంచేస్తూ ప్రతి పంచాయతీలోను, పాఠశాలలోనూఉన్నగ్రంథాలయాలను తెరవడానికిగల అవకాశాలను పరిశీలించాలని ఆయన అన్నారు. జాతి యోధ్యమంలో గ్రంథాలయోద్యమం ఒక అంతర్భాగమైనసంగతిని ఈసందర్భంగా ఆయన గుర్తుచేశారు.

సిటీ సెంట్రల్ లైబ్రరీ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజారెడ్డి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో గ్రంథాలయాల పనితీరుతెన్నులపట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తపరచారు.

మనిషి మనుగడకు గాలి,నీరు,వెలుగు ఎంత అవసరమో విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలుకూడా అంతే అవసరమని గ్రంథాలయోద్యమ నాయకుడు శ్రీ కోదాటి నారాయణరావు అన్నారు.

ఎనిమిది నెలలుగా జీతం లభించని ఉద్యోగులు

పాడేరు, నవంబరు 15 (యు. ఎన్. ఐ)

విశాఖజిల్లాలో పాడేరు సమితిలోని 58 ప్రత్యేక పాఠశాల కేంద్రాలలో మొత్తం 180 మంది ఉద్యోగులకు గత 8 నెలలుగా జీతాలు లభించడంలేదు.

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఈ పేద నాలు మొత్తాన్ని పంజూరు చేయడంలో జాప్యంవల్లనే ఈ ఇబ్బంది ఏర్పడిందనీ, ఒకటి రెండు రోజులలోనే దీనినిపరిష్కారం చేయడం జరుగుతుందనీ అధికారులు చెప్పారు.

రేపటినుండి తంతి, తపాలా వారోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 15

ఈ నెల 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు తంతి తపాలాశాఖ వారోత్సవాలు జరుగుతాయి. ఈ వారం రోజులలోను జరిగే వివిధ కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

17వ తేదీ హిమాయత్‌నగర్, కాచిగూడా, ఖమ్మీదాద్ సబ్ ఆఫీసులలో గాను సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే రాజ్యాంగ ధర్మాసనం పరిశీలనకు నివేదించారు.

చిలకలూరిపేటకు చెందిన శ్రీ వై. జోసెఫ్ సుబాబుడు వై. మోహన్‌ను గుంటూరు మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరంలో ప్రవేశానికి మొదట్లో ఎంపిక చేసి తరువాత అతడు జన్మతః హిందువు కాదనేనెపంతో ప్రవేశం నిరాకరించారు. ఆ నిర్ణయాన్ని సవాలుచేస్తూ మోహన్ తండ్రి సుప్రీంకోర్టులో దాఖలుచేసిన పిటిషనుపై తీర్పునిస్తూ న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణయ్యర్, జస్టిస్ సెన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. మోహన్ తండ్రి ఒక క్రైస్తవుడు. తల్లి హిందువు. మోహన్ తల్లి తండ్రులు ఇద్దరూ క్రైస్తవులు. మోహన్ తల్లి తండ్రులు ఇంటి పేరు మార్చుకోవడానికి పూర్వం మాదిగలుగా పిలవబడేవారు. మోహన్ తండ్రి ఒక ఆంగ్లో ఇండియన్ కుటుంబానికి చెందినవారు. మోహన్ కుటుంబం ఆదిలాబాద్‌లో మాదిగలుగా పనిచేస్తున్నారు. వైద్యకళాశాలలో ప్రవేశంకోసం మోహన్ రావు హిందూమతం స్వీకరించాడు. అతడు హిందువు (మాదిగ) అని నరసరావుపేట తహసీల్దార్ సర్టిఫికేట్ ఇచ్చారు. మోహన్ రావు తల్లితండ్రులు ఇంకా క్రైస్తవులుగానే ఉన్నారు.

కృష్ణా జిల్లాలో 31 వేల టన్నుల బియ్యం నిలువలు

మచిలీపట్నం, నవంబర్ 15 (హి.స)

గత నెల 27 నాటికి కృష్ణాజిల్లాలో 31,395 టన్నుల బియ్యం నిల్వలున్నాయి.

జిల్లా సరఫరా అధికారి సమాచారం ప్రకారం 7,226టన్నుల బియ్యం ఆహార సంస్థవద్ద, 23,541 టన్నులు మిల్లర్లవద్ద 628 టన్నులు మార్కెటింగ్ ఫెడరేషన్ వద్ద నిల్వ ఉన్నాయి.

జిల్లాలో 769 చౌక దుకాణాలద్వారా బియ్యం అమ్మకం సాగుతోంది.

రేషన్‌బోర్డు సెప్టెంబర్ కోటాకు2500 టన్నులు కేటాయించిన ప్రభుత్వ ధర కంటె మార్కెటులో ధర తక్కువగా ఉండటంచేత చౌకదుకాణదారులు బియ్యంప్రభుత్వంవద్ద నుండి కొనుగోలు చేయలేదు.

అక్టోబర్ నెలకు 500 టన్నుల గోధుమ 805 టన్నుల పంచదార విడుదలచేశారు.

హరిజనులకిచ్చే రాయితీలు హైందవేతరులకు వర్తింపుపై సుప్రీమ్‌కోర్టు పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 15 (యు. ఎన్. ఐ)

హరిజనులకు ఇచ్చే రాయితీలను పొందడానికి జన్మతః హిందువై ఉండాలా లేక హిందూ మతంలో విశ్వాసం ఉంటే చాలా అనే అంశాన్ని నిర్ణయించడానికి గాను సుప్రీమ్‌కోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే రాజ్యాంగ ధర్మాసనం పరిశీలనకు నివేదించారు.

చిలకలూరిపేటకు చెందిన శ్రీ వై. జోసెఫ్ సుబాబుడు వై. మోహన్‌ను గుంటూరు మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరంలో ప్రవేశానికి మొదట్లో ఎంపిక చేసి తరువాత అతడు జన్మతః హిందువు కాదనేనెపంతో ప్రవేశం నిరాకరించారు. ఆ నిర్ణయాన్ని సవాలుచేస్తూ మోహన్ తండ్రి సుప్రీమ్‌కోర్టులో దాఖలుచేసిన పిటిషనుపై తీర్పునిస్తూ న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణయ్యర్, జస్టిస్ సెన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. మోహన్ రావు పేరు మొదట్లో జాన్సన్ అతడు జన్మించినప్పుడు అతనితల్లితండ్రులు క్రైస్తవులు. అతని తల్లితండ్రులు క్రైస్తవ మతం పుచ్చుకోవడానికి పూర్వం మాదిగలుగానే చెందినవారు. షెడ్యూలు కులాల జాబితాలో మాదిగలుకూడాఉన్నారు వైద్యకళాశాలలో ప్రవేశంకోసం మోహన్ రావు హిందూమతం స్వీకరించాడు. అతడు హిందువు (మాదిగ) అని నరసరావుపేట తహసీల్దార్ సర్టిఫికేట్ ఇచ్చారు. మోహన్ రావు తల్లితండ్రులు ఇంకా క్రైస్తవులుగానే ఉన్నారు.

డిసెంబరు 1న జెరాల్డ్ ఫోర్డ్ పెకింగ్ సందర్శన

పెకింగ్, నవంబర్ 15 (రాయిటర్)

డిసెంబరు 1 నుండి 5 వరకు అమెరికా అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ చైనా సందర్శిస్తారని నిన్న వాషింగ్టన్‌లోనూ, పెకింగ్‌లోనూకూడా ప్రకటించారు. పెకింగ్ వార్తా సంస్థ ఈ విషయాన్ని ప్రకటిస్తూ ఫోర్డ్ చైనా పర్యటనలో పెకింగ్ మాత్రమే సందర్శిస్తారు. పెకింగ్ లేక చైనాలోని ఇతర పట్టణాలుకూడా సందర్శిస్తారోలేదో తెలియరాలేదని పేర్కొన్నారు.

పత్రికా వ్యవస్థలో మౌలికమైన మార్పులు

బొంబాయి, నవంబర్ 15 (హి.స)

పత్రికా వ్యవస్థలో మౌలికమైన మార్పులు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, త్వరలోనే ఒక నిర్ణయం గైకొనగలమని కేంద్ర సమాచారమంత్రి శ్రీ ఇంద్రా చెప్పారు.

పర్సింగ్ జర్నలిస్టుల యూనియన్‌లో ప్రసంగిస్తూ శ్రీ ఇంద్రా,పత్రికలను వాణిజ్య సంస్థలనుండి విడదీసేందుకుకూడా ప్రభుత్వం తగిన చర్యలు గైకొనవలోతోందని చెప్పారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ కోల్పే స్వాగతం పలికారు.

సమితి అధ్యక్షులపై అవిశ్వాస ప్రకటన అవకాశాల రద్దు

బిల్లు పరిశీలనలో ఉన్నట్టు

మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 15 (యు.ఎన్.ఐ)

పంచాయతి సమితుల అధ్యక్షులపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే అవకాశాలను తొలగించడానికి రూపొందించిన పంచాయత్‌రాజ్ సవరణబిల్లు పెర్టు కమిటీ పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర పంచాయత్‌రాజ్ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ మొన్న ఇక్కడ చెప్పారు.

పంచాయత్‌రాజ్ సంస్థలు సమర్థవంతంగా పనిచేయడానికి సమితి అధ్యక్షుల పట్ల ప్రజలకు విశ్వాసం కలుగజేయడానికి ఈ చర్య అవసరమని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సముద్ర వ్యవహారాల మండలిలో తిరిగి ఇండియా సభ్యత్వం

న్యూఢిల్లీ, నవంబర్ 15 (హి. స)

సముద్ర వ్యవహారాల ప్రపంచ మండలిలో భారతదేశానికి తిరిగి సభ్యత్వం లభించింది.

లోగడ 1959లో జరిగిన ఎన్నికలలో కూడా భారతదేశానికి సభ్యత్వం లభించింది.

ఇంటర్ గవర్నమెంటల్ మెరైన్ అగ్రనైజేషన్ అనే పేరుగల ఈ సంస్థ సముద్ర వ్యాపారం,రవాణా వ్యవహారాల పై అంతర్జాతీయ స్థాయిలో సలహాసంస్థగా వ్యవహరిస్తోంది.

దీనిలో 18 దేశాలకు సభ్యత్వంఉన్నది

నేడు సెదాబాద్‌లో యోగ అకాడెమీ వార్షికోత్సవం

హైదరాబాద్, నవంబరు 15

సైదాబాద్‌లోనిలోని శ్రీరామచంద్ర స్వామిదేవాలయంలో యోగఅకాడెమీఖాళ్ వార్షికోత్సవం ఈ నెల 16న సాయంత్రం 5-30 గంటలకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షతన జరుగుతుంది.

పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీమతి సరోజినిపుల్లారెడ్డిముఖ్యఅతిథిగావిచ్చేస్తారు

రత్నసభాపతికి చీరాలలో సన్మానం

చీరాల, నవంబర్ 15

చీరాలలో అర్యవైశ్య కళ్యాణమండపంలో రాష్ట్రభూమితనభాధ్యాంక్ అధ్యక్షులు శ్రీ బి. రత్నసభాపతిని చీరాలభూమి తనభాధ్యాంక్‌వారు సన్మానించారు.

సభాప్రారంభకులు చీరాల భూమితనభాధ్యాంక్ అధ్యక్షులు శ్రీ రామమూర్తి సభాధ్యక్షులను ఆహ్వానితులను సభావేదికపైకి ఆహ్వానించారు.

సభకు శ్రీ ఎస్. రాజగోపాలరావు అధ్యక్షతవహించారు. ఎల్.ఎం.పి.నూతలపాటి తోసహ శాసనసభ్యుడు జి.కోటయ్య గొట్టిపాటి ఆనందరావు పేమవరపు వెంకటేశ్వర్లు షేకుహసన్ సాహెబ్ పర్చూరు నియోజకవర్గపు శాసనసభ్యుడుపద్దుకూరి నారాయణ పుల్లెలరత్నయ్య పసుపులేటి కోటేశ్వరరావు చీరాల భూమితనభాధ్యాంక్ అధ్యక్షులు శ్రీ రామమూర్తి తదితరులు ప్రసంగించారు.

తరువాత రత్నసభాపతి ఒక ప్రకటన సమాధానమిస్తూ భూమివిలువ పెరిగేందుకు పంటలుబాగా పండించేందుకునాను. నీటి వసతులకు బావులకు ట్యాక్టర్లు కొనుక్కునేందుకు భూమితనభా బ్యాంక్ అప్పులు ఇస్తుంది అని తెల్పినారు. రైతులు బాగా అభివృద్ధి చెందాలిఅభివృద్ధిపథంమొత్తంలో అర్బనీ దేశం ఒక్కటే పొలాలకుఇచ్చే ఋణాలపై పడిలేకుండా ఇస్తున్నదని అన్నారు. తరువాత గ్రౌలెట పెంటుపేటవారికి చేపలు పట్టేవారికి బ్రౌలెట కొనేవారికి కూడా ఋణాలు ఇచ్చేందుకు పథకం ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

స్త్రీని మానభంగం చేసిన యువకుని బహిరంగంగా కాల్చివేత

టీహెచ్ నవంబర్ 15 (ఎ. పి)

సెక్యూరిటీ అధికారులుగా నటిస్తూ ఒక వ్యక్తిని, అతని సోదరిని అపహరించి తీసుకొని పోయి ఆ సోదరిని మానభంగం చేసిన నేరానికై మిస్రుకు సౌదీ అరేబియన్లను నిన్న సౌదీ అరేబియా రాజధాని దమ్మాన్ రియాద్‌లో నేడు బహిరంగంగా కాల్చివేశారని రియాద్ రేడియో ప్రకటించింది. నేరం జరిగిన 24 గంటలలోనే నిందితులకు ఈ ఉరిశిక్ష అమలు జరిపారు

ఇస్లామ్ మత నిబంధనం ప్రకారం వ్యభిచారం చేసిన వారిని రాళ్లు రువ్వి తరుమండంతోలిచు మానభంగం చేసినవారిని చలనరికి వేయడం ఆచారం.

జనవాక్యం

రాయిరల్ ఆలయ పునరుద్ధరణ

ఆర్యా,

గత వారం మంత్రి సాగి సూర్యనారాయణరాజు కరీంనగర్ జిల్లాలో దేవాలయ పునరుద్ధరణ కొరకై 65 వేల రూపాయల కేటాయించినట్లు తెలియజేశారు కాని ఒక ముఖ్యమైన దానిని వారుమరిచారో... లేక వారి దృష్టికి రాలేదో అర్థంకావడం లేదు. తెలుగు రాజులైన కాకతీయులు "జగిత్యాల" జాబూకాలోని రాయికల్ గ్రామంలో ఒక ఆలయం కట్టించారు. దీనికి కొద్ది చారిత్రక ఆధారాలు కలవు. ఈ ఆలయంలోని శిల్పాలు, నిర్మాణ పద్ధతి వెయి స్తంభాల గుడిని పోలియుంటుంది. పెద్ద ప్రాకారంలో మూడు గోపురాలతో వున్న గుడికి ఇప్పుడు పరియైన పర్యవేక్షణలేదు. దీని ప్రాకారము కూలిపోయినందున, దీని స్థలం ప్రక్కనున్నవారు ఆక్రమించుకొంటున్నారు. ఈ గుడిలో పెద్ద శిల్పసంపద లేకపోయినా, ఇది ఆనాటి నిర్మాణ చాతుర్యాన్ని చాటుతుంది మొత్తం గుడి రాయితో కట్టబడినదే.

మంత్రిగారు కల్పించుకొని, యిదిపన తెలుగువారి పూర్వ వైభవానికి చిహ్నముగా పరి రక్షించవలసి వుంటేటట్లుగా పునరుద్ధరించి, దీనికై కొంత డబ్బు కేటాయించి, దీనిలో తిరిగి కనకాంతులు విరాజిల్లు చేయగలరని ఆశిస్తున్నాము. దీని ప్రక్కనే చెరువు, పచ్చని పంటపొలాలు వుండుటవలన దీనిని "పిక్ నిక్-స్పాట్"లా కూడా మార్చవచ్చును.

సి.హెచ్.వి. ప్రభాకర్‌రావు
జగిత్యాల

* * *

సంగారెడ్డికి రైలు మార్గం అవసరం

ఆర్యా,-

మెదక్ జిల్లా చరిత్రను ఒక్కసారి పరిశీలిస్తే పరిశ్రమల్లోగానీ వంటకు జిల్లాను మెటుకు సీమ అన్నారు. ఒకనాడు సంగారెడ్డిపట్టుపరిశ్రమకెంతో వాసికెక్కింది. ఈజిల్లాలో రామచంద్రాపురంలోని బి. హెచ్.ఇ.ఎల్. అను పెద్ద పారిశ్రామిక సంస్థ ఏనాడో వెలసింది. అంతేకాదు దానికి దగ్గరగా పున్నవంటచెరువు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధిచెందుతున్నది ఈ జిల్లాలో సిద్దిపేట, సదాశివపేట,జోగిపేట,మెదక్ పట్టణాలు వాణిజ్యరంగంలో ఎంతగాన

ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి
ఆదివారం 16-11-1975

పగవులు

వెలుగును చీకటి మింగుతోంది. ఆకాశంలో మినుకు మినుకుమనే చుక్కల్ని మేఘాలు కప్పేస్తున్నాయి. గతుకులబాటలో బండి గబగబా పరుగెత్తుతోంది. బండిలో పిల్లవాని హీనస్వరం వినిపిస్తోంది. బండి ముందు చిన్నడు పరుగెత్తుతున్నాడు. ఎర్రన్న యెర్రిన్న అదిలిస్తున్నాడు.

'చిన్నా! నువ్వుకూడా బండ్లో కూచోరా' అన్నాడు యెర్రిన్న.

"ఎందుకయా! నా కాళ్ళలో కండ వుంది. ఎద్దు బక్కయిగదా! అటికంటే జోరుగా పరుగుకుతా!' అన్నాడు చిన్నడు.

బండ్లో బక్కయ్య మూలుగు వినిపించింది కొరుకు దిక్కుచూసి మీదచెయివేశాడు. యెర్రిన్న. చచ్చి స్వర్గానవున్న యెర్రిమ్మ జ్ఞాపకం వచ్చింది యెర్రన్నకు.

ఎర్రమ్మ పదిహేనేళ్ళకు కాపురానికొచ్చింది. ఇరవై యేళ్ళు భర్తతో కాపురం చేసింది. కాపురానికొచ్చిన ద్వాదశ వసంతాలకు ఆమె కడుపుకాసింది. బక్కయ్యకి పుడు తోమ్మిదేళ్ళు. ఏడాదిక్రితం భర్తనూ బక్కయ్యనూ వదిలి యెర్రిమ్మ వెళ్ళి పోయింది.

ఎర్రన్నది చిన్న వ్యవసాయం. బాలీ దాలని ఐతుకులు. కలో గంజో త్రాగుతూ కాలం వెళ్ళబుచ్చుతుంటారు. కొడుకు బక్కయ్య రోజూ పూళ్ళో వున్నబళ్ళోకి పోతుంటాడు. రెండు బక్కెడ్లను తోలుకొని పొలంపనికి వెళ్ళేవాడు యెర్రిన్న. అదేం మాయదారిరోగమో పదిరోజులుగా బక్కయ్య మూసినకన్ను తెరువడంలేదు. మూల్గు మానడంలేదు ఏకరకాల చెట్ల మందులు గ్రామంలోని నాటు వైద్యుల చేత పోయించాడు. ఇక మాచేత కాదని వారన్నాక, తానప్పుడప్పుడు సాయపడే రెడ్డి దగ్గర బండి అరుకొన్నాడు. తన బక్కెడ్లను కట్టుకొని బస్టీకి బయల్దేరాడు యెర్రన్న. పక్కింటి చిన్నడు సాయంగా వచ్చాడు.

ఎర్రిన్నవంకాంతురం బక్కడు. చిక్కిపోయిన బక్కడు. చిన్నారి బక్కడు.

కొడుకు దిక్కు మళ్ళోసారి చూశాడు యెర్రిన్న.

బండి బస్టీలో ప్రవేశించింది.

'డాక్టరిల్లుమెక్కడుంటుంది.యెర్రయ్యా' అడిగాడు. చిన్నడు.

"దగ్గరే వుంటది. ఆ పెద్ద రోడ్లోనే. బస్సుస్టాండు దగ్గరనేచూడు. ఆ యన సర్కారు డాక్టరువాడు. అదీగాకసర్కారు దవాఖానాకుపోతే ఈ మధ్య రాత్రిఅయన లేస్తాడా! వస్తాడా! చూస్తాడా! అందుకే ఇటు మళ్ళు. ఆ డాక్టరీ ఈ మ్యూలీ గారింటికి పోదాం" అన్నాడు యెర్రన్న.

బండి డాక్టరింటి ముందాగింది. మధ్య రాత్రి బస్టీ నిర్మానుష్యంగా నిశ్శబ్దంగా వుంది. డాక్టరు తలుపు తెరిచాడు.

దండంపెట్టి పిల్లవాణ్ణి డిస్పెన్సరీలోకి తెచ్చాడు యెర్రన్న. టేబుల్‌మీద పడుకోబెట్టాడు. డాక్టరు నిద్రమబ్బును దూరం త్రోసి పిల్లవాణ్ణి పరీక్షచేశాడు. పింట పెంట రెండింజక్షన్లిచ్చాడు.యెర్రిన్న దిక్కు జూశాడు. నలిగిపోయిన పదిపత్రా డాక్టరు చేతుల్లో పెట్టి దండం పెట్టాడు. యెర్రన్న. డాక్టర్ పిల్లవానికి గ్లూకోజ్ యెక్కించాడు. బక్కయ్యలో స్పృహలేదు.

గడియారం చూసుకొన్నాడు. డాక్టర్. ఎర్రన్న డాక్టరు దిక్కుచూశాడు. పేదవి పరిచాడు డాక్టర్. "డాక్టర్‌గారూ!"అంటూ కాళ్ళమీద పడ్డాడు యెర్రన్న. డాక్టరతణ్ణి లేవనెత్తి కుర్చీ తట్టాడు. లాభం లేదని తలవూపాడు.

'నా కొడుక్కు జీవగండన్నా పోనుకుంటా డాక్టర్!' అంటూ బయటకు పరుగెతాడు యెర్రన్న. బయట చిన్నడు. ఎడ్లకు మేతవేసి బక్కన నిలబడ్డాడు. ఎద్దు మేత మిట్టుకోడంలేదు.

'చిన్నా! నువ్వు బక్కయ్య పక్కనుండు-నెనిప్పుడే వస్తా' అంటూబండిలోని గొంగట్లో వున్న గ్లాసు తీసుకొని పరుగెతాడు బస్సు స్టాండు వైపు యెర్రన్న.

చిన్నడు డిస్పెన్సరీలోకి వెళ్ళాడు.

బస్సు స్టాండులో చిన్న హోటల్ తెరిచి వుంది. అందులో చిన్న డబుల్‌రొట్టె (కుల్చా) తీసుకున్నాడు. గ్లాసులో పాలు పోయించుకున్నాడు. డాక్టరింటి వైపు నడిచాడు.

పాపం బక్కడు యెంత విలవిల్లాడి పోతున్నాడో! ఆ 'యెర్రి' వాణ్ణి ఏలు నుంచో యెమో ఆలోకం నుండి. దాని తోందర చూడు - ఈలోకమంటె యేమ్ తెలియనోణ్ణి చిన్నోణ్ణి రమ్మంటుంది. ఈలోకాన్నంతా చూసిన తనను తల్చడమే లేదు. అది ఏలిన్నే మాత్రం నేను నాకొడుకును తోలానా! నేనన్నా వెళ్ళాగాని నా కొడుకు వెళ్ళడానికి వీల్లేదు. నాకొడుక్కేమయింది, డాక్టరుగారు ఇంజక్షనిస్తున్నారు బాగవుతది.

ఆ ఆలోచనల్లోపడి పరధ్యాన్నంలో మునిగి పక్క ఇంట్లోకి వెళ్ళాడు యెర్రన్న ఆ ఇంటి తలుపులు కూడా అప్పుడప్పుడే తెరిచారు. తాను మరో ఇంట్లోకి వచ్చానని తత్తరపడి బయటకు వెళ్ళబోతున్న యెర్రన్నమీదచూసి 'కొంగ పట్టుకోండి' అన్నాడా ఇంట్లోని వ్యక్తి. అంతే మరొకరొచ్చి యెర్రన్నమీద పడ్డాడు. ఇంట్లోని వాళ్ళంతా లేచారు. ఇద్దరు యువకులు మరో ముసిలాడు యెర్రన్నను చితుకబాదారు.

'నేను దొంగను కానయ్యా! డాక్టర్లిను కోని మీ ఇంట్లోకి వచ్చాను. ఇంగో చేతుల్లో-పాలూ-రొట్టె కొట్టొకండయ్యా... పిడిచి పెట్టండయ్యా...మరొళ్ళు పట్టుకుంటాను' అన్నాడు యెర్రన్న.

'దొంగికబట్టుకున్నందిలండ్డికొరుకుకున్న' అన్నాడు ముసిలాడు.

ఇద్దరు యువకులు చెవులు వాయించారు. వీపు మీద గుద్దారు. పొట్టలో తన్నారు. ఎర్రన్న కుడుచు గోడకు కొట్టుకుంది. నొసలు చిట్లింది. కిందపడ్డాడు. కొన్ని వాలు వొరికిన్లై. అయినా గ్లాసును జర్రగా పట్టుకున్నాడు. రొట్టెను వదుపలేదు.

'మీ కాళ్ళ మొక్కుతానయ్యా! డాక్టర్ ఆమ్యూల్ దగ్గరికి మా పిలగాన్ని తీస్కెళ్ళుమయ్యా వాడేమో చావు బతుకుల్లో వున్నాడయ్యా! నన్ను పిడిచి పెట్టండయ్యా! కాదాలంటే నా పెండ్ల రండయ్యా!' అన్నాడు యెర్రన్న.

'డాకరూ లేరూ. యాక్టరూ లేరు. వీణ్ణా కిటికీకి కట్టెయ్యండ్రా!బతకడు వెళ్ళి పోలీసు స్టేషన్లో రిపోర్టు ఇచ్చిరాండ్రా!' అన్నాడా ముసిలాయిన యువకులనుదేశిస్తూ.

ఓ యువకుడు తాడుతీసుకొని యెర్రన్న దగ్గరికి వెళ్ళి రెట్టబట్టుకున్నాడు. ఎర్రన్న లబోదిబో అని మొత్తుకున్నాడు. ఎల్లి పెట్టబోతున్న అతని కళ్ళముందు కొరుకే తిరుగుతున్నాడు. అదే సమయంలో ఆ దారిగుండా ఇద్దరు పహరా జవాన్లు పోతున్నారు. వారి ఇంట్లోకి వచ్చాడు. ఎర్రన్న వాళ్ళనుచూసి దండం పెట్టాడు.

'వీన్ని పోలీస్టేషన్‌కు పట్టుకెళ్లండి... మా ఇంట్లకు దొంగతనానికి వచ్చిండు' అన్నాడు ముసిలాడు.

"నేను దొంగను కానయ్యా! నా కొడుకును డాక్టర్ దగ్గరకి తెచ్చాను. ఆ ఇంట్లోకి పోయ్యి పొరపాటున ఈ ఇంట్లకు వచ్చాను. నన్ను నమ్మండయ్యా! ఇదిగో పాలూ-రొట్టె. కావుంటే నా యెండకి రండయ్యా! నా కొడుకును చూపిస్తాను" అన్నాడు యెర్రన్న.

యువకులు. పోలీసులు. యెర్రన్న. ముసిలాడు డాక్టరు ఇంట్లోకి పరిగెడారు. ఎర్రన్న వొళ్ళు హూనమయింది. నొసలు నుండి రక్తం స్రవిస్తుంది. అక్కడక్కడ దెబ్బలొచ్చినై. దెబ్బలకు రక్తం పేరుకుపోయింది. అయినా అందరికన్నముందుగా ఆత్రంలో కెలిరి దగ్గరికి పరుగెత్తాడు.

టేబిల్‌మీద బక్కయ్యపై రెల్లని బట్ట కప్పివుంది.

డాక్టర్ బుర్రపట్టు. ఏసుక్రీస్తు. గాంధీల బొమ్మలదిక్కు చూస్తున్నాడు. చిన్నడు నోట్లో బట్ట కుక్కుకొని యేడుస్తున్నాడు. ఎర్రన్న చేతుల్లోని పాలగ్లాసు బక్కయ్య శవంమీద పడింది. రొట్టె కాళ్ళక్రింద నలిగింది. పోలీసులు. యువకులు ముసిలాడు డిస్పెన్సరీనుండి బయటికి వచ్చారు

'నువు ముగ్గురు తాకారి నడవండి' అన్నాడో పోలీసు.

'వాణ్ణాలా చావబాదుతారా. మీ ఎవ చెప్తాం ఏసండి' అన్నాడు మరో పోలీసు

'ఏమింకవండి. తప్పు జరిగిపోయిందికి.. యెదరికన్నా తెలిస్తే తుప్పున వుమ్మేస్తారు. ఇంట్లోకి రండి' అన్నాడు ముసిలాడు.

అందరు ఇంట్లోకి వెళ్ళారు.

మమ్మల్ని వదిలి పెట్టండి' అన్నాడు ముసిలాడు పదిరూపాయలు తెచ్చిస్తా.

'ఈ ముష్టి పదిరూపాయలు లెవడికొద్దు వాలి... మీదు స్టేషన్‌కు నడవండి' అన్నాడు పోలీసు.

మరో ఇరవైతెచ్చి వాళ్ళ చేజుల్లో పెట్టి చేతులు పట్టుకున్నాడు ముసిలాడు. పోలీసులు బయటికి వచ్చారు. ముసిలాడు తలుపు మూశాడు.

అప్పుడే యెర్రన్న "బక్కయ్యకట్టె"ను తెచ్చి బండిలో పెడుతున్నాడు. చిన్నడు బండి కడుతున్నాడు. పోలీసులు వొకరి మొగాలొకరు చూసుకొన్నారు. తమలో తాము నవ్వుకొన్నారు. సందులోని సారా కొట్టువైపు సాగిపోయాడు.

బండిముందు చిన్నడు నడుస్తున్నాడు. బండిలో ప్రాణంలేని బక్కడున్నాడు. బక్కయెద్దు కమ్మీళ్ల వద్దిస్తూ చిన్నని వెంట నడుస్తున్నాయి. బండి వెనుక కొయ్యపట్టు కొని కీలుబొమ్మలా అడుగులు వేస్తున్నాడు యెర్రన్న.

కసిరెడ్డి కస్తూరి

గెతాడు యెర్రన్న. బయట చిన్నడు. ఎడ్లకు మేతవేసి బక్కన నిలబడ్డాడు. ఎద్దు మేత మిట్టుకోడంలేదు.

'చిన్నా! నువ్వు బక్కయ్య పక్కనుండు-నెనిప్పుడే వస్తా' అంటూబండిలోని గొంగట్లో వున్న గ్లాసు తీసుకొని పరుగెతాడు బస్సు స్టాండు వైపు యెర్రన్న.

చిన్నడు డిస్పెన్సరీలోకి వెళ్ళాడు.

బస్సు స్టాండులో చిన్న హోటల్ తెరిచి వుంది. అందులో చిన్న డబుల్‌రొట్టె (కుల్చా) తీసుకున్నాడు. గ్లాసులో పాలు పోయించుకున్నాడు. డాక్టరింటి వైపు నడిచాడు.

పాపం బక్కడు యెంత విలవిల్లాడి పోతున్నాడో! ఆ 'యెర్రి' వాణ్ణి ఏలు నుంచో యెమో ఆలోకం నుండి. దాని తోందర చూడు - ఈలోకమంటె యేమ్ తెలియనోణ్ణి చిన్నోణ్ణి రమ్మంటుంది. ఈలోకాన్నంతా చూసిన తనను తల్చడమే లేదు. అది ఏలిన్నే మాత్రం నేను నాకొడుకును తోలానా! నేనన్నా వెళ్ళాగాని నా కొడుకు వెళ్ళడానికి వీల్లేదు. నాకొడుక్కేమయింది, డాక్టరుగారు ఇంజక్షనిస్తున్నారు బాగవుతది.

ఆ ఆలోచనల్లోపడి పరధ్యాన్నంలో మునిగి పక్క ఇంట్లోకి వెళ్ళాడు యెర్రన్న ఆ ఇంటి తలుపులు కూడా అప్పుడప్పుడే తెరిచారు. తాను మరో ఇంట్లోకి వచ్చానని తత్తరపడి బయటకు వెళ్ళబోతున్న యెర్రన్నమీదచూసి 'కొంగ పట్టుకోండి' అన్నాడా ఇంట్లోని వ్యక్తి. అంతే మరొకరొచ్చి యెర్రన్నమీద పడ్డాడు. ఇంట్లోని వాళ్ళంతా లేచారు. ఇద్దరు యువకులు మరో ముసిలాడు యెర్రన్నను చితుకబాదారు.

'నేను దొంగను కానయ్యా! డాక్టర్లిను

మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి?



32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!

మీ పిల్లల యొక్క పళ్ళు, ఎముకలూ పెరగటానికి పెద్దలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజుకు కమ్మనీ, రాస్‌బెరీ రుచిగల కాల్షియం-శాండోజ్ 4-6 బిళ్ళలు యిస్తే చాలు. పళ్ళు గట్టిపడి ఎముకలు పటిష్టమవుతాయి. దానితోబాటు వాళ్ళకు విటమిన్ సి, డి, బి12 కూడా అందుతుంది.

ముఖ్య విషయం: కాల్షియం-శాండోజ్‌లో, మీ శరీరం దాన్ని ఉపయోగించుకుంటుందని డాక్టరు చెప్పే కాల్షియం గ్లూకోనేట్ ఉంది.

పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 రెట్లలో చాలా ఎక్కువగా పరిగారిస్తే శక్తియ పరిశోధన తేల్చి చెప్పింది.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి

స్వార్థం

"యేం రాజు అలా దిగులుగా వున్నావేం"

ఖాన్యంలోకి చూస్తు ఆలోచిస్తున్నరాజు మాలతి మాటలు వినగానే వులికిపడి పలుకులు వినబడిన వైపు తిరిగి.

"ఆ! యేం లేదు. ఇవ్వాల మనసు కోలా వుంది" అన్నాడు.

"యేందుకో యీ కవితులాపికంతా మనసులో మననుండదట. యెప్పుడు యేదో ఆలోచిస్తానే, యేదో ప్రాసుకుంటూనే, యేదో పోగొట్టుకున్న వాళ్లలా విచారంగా కనబడుతారు" అంది మాలతి.

"అవును మాలతి నిజంగానే పోగొట్టుకున్నాను" అన్నారు. తలవంచుకొని రాజు విచారంగా.

యేందోగ" విచిత్రంగా కళ్ళుత్రిప్పుతు ప్రశ్నించింది మాలతి.

"ఉద్యోగం" అన్నారు రాజు.

"అంతేనా" నిటూర్చింది మాలతి.

"యేం అంత తేలికగా మాట్లాడుతున్నావు. ఉద్యోగం పోయిందన్న విచారకరమైన విషయంకూడ తేలికగా తీసి పారేస్తున్నావు" అన్నాడు రాజు.

"పోతే పోయింది వెదవ వుద్యోగం నువ్వూనూ. అది పోతే దాని అబ్బమరోటి దొరుకుతుంది. ప్రపంచంలో భారతీయులు ఆసియాఖండములోని ప్రదేశములనేగాక ఆఫ్రికా ఖండమునకు సమీపమునకుగల మెడిగాస్కర్‌కు వెళ్ళి యాత్రీకులుగూడ నాక్రమించుకొను నంతటి ప్రబలులై యుండిరి. క్రీ. పూ. బహుశ

క్రీ. శే. కొడిమేల భూమయ్య

240 సంవత్సరముల ప్రాంతములో ఆగ్నేయ కాలమందు బౌద్ధులెందరో ఇటటికి వచ్చినటుల మహాసంశయమున గలదు.

పాహియాను క్రీ. శ. 404 సంవత్సరంలో వి.ఐ.టి. యను దేశమునకు వచ్చినప్పుడవ్వట అందరు హిందువులే యుండినవి అని వ్రాసెను. కాశ్మీర రాజవంశమునకు చెందిన గుణవర్మ క్రీ.శ. 428లో నవ్వటికి వెళ్ళి యాత్రీపవురాజీన ఆమె కుమారుని మహాయాన బౌద్ధ మతావలంబులుగా మార్చెనట. నాటినుండియు సుమత్ర బౌద్ధ రాజ్యమయినది. ఆ కాలమున నవ్వట శ్రీ విజయమను రాజ్యము మిగులపేరు బడిసి యుండినది. మరియు దేశమునుండి వచ్చిన శైలేంద్ర వంశము వారి రాజ్యమున కధిపతులుగ నుండి విశేషముగ కీర్తివంతులయిరి. ఇచ్చట సంస్కృత వ్యాకరణమును, బౌద్ధగ్రంథములను చదువుటకు క్రీ. శ. 690లో వచ్చిన ఎల్. సింగ్ శ్రీ విజయమునకు మలయదేశము లోబడియుండెనని వ్రాసినారు. 7వ శతాబ్దమునాటికి భారతీయుల పలన రాజ్యము క్రింద సుమత్ర పలుకు బడిగల రాజ్యముగాను, నొకాలమున సుప్రసిద్ధముగ నుండెననుట నిశ్చయము.

సుమత్ర హిందూదేశముతో చాలా

(మిగతా 4వ పేజీలో)

"రసస్రవంతి" - "కావ్యసుధ"

చేశానో, మీకేం తెలుస్తుంది. ఈ పెదవ జీవితం నడుపుకోవడానికి. జీవనోపాధి కల్పించుకోడానికి. నాకాళ్లపై నేను నిలబడడానికి కనబడిన పెద్దమనుష్యులందర్ని అడిగాను. పనికిమాలిన పెదవల నెందర్నో పేరుకున్నాను. అంతెందుకు కలిసిన ప్రతి కుక్కను. గాడిదను అడిగాను" అన్నారు నిటూర్చుతు రాజు.

"అయ్యో! కవి కుక్కలు. గాడిదలు

(మిగతా 5వ పేజీలో)

పతంజలి యోగతత్త్వము

భారతీయ తత్త్వశాస్త్రమునకు పతంజలి యోగతత్త్వమొక అమూల్యమైన కానుక. అందుకే యోగతత్త్వశాస్త్రము పతంజలి యోగమనికూడా పేరు. సుప్రసిద్ధి గాంచిన పతంజలి యోగసూత్రము యోగతత్త్వశాస్త్రమునకు పునాది. యోగసూత్రముపై వ్యాసుడొక అమూల్యమైన సంగ్రహ వ్యాఖ్యానమును వ్రాసెను. ఈ సూత్రమునే యోగశాస్త్రమని లేదా వ్యాసశాస్త్రమనికూడా యందురు. ఈ వ్యాసశాస్త్రమునకే వాచస్పతి "తత్త్వవైశారది" యను నొక విశ్వసనీయమైన ఉపవ్యాఖ్యానము నొసర్చెను. భోజరాజువిరచితమైన "వృత్తి" "యోగమణి ప్రభ" లకు కూడా కొంత ప్రామాణ్యత లేకపోలేదు. ఇటులనే విజ్ఞాన భిక్షువుయొక్క యోగవార్తికము. యోగసార సంగ్రహములు చెప్పదగినవైనప్పటికి అవి చాలా ప్రఖ్యాతిగాంచినవనే చెప్పవచ్చును.

యోగశబ్దము అనేక అర్థములలో ఉపయోగింపబడినది. ముఖ్యముగా భగవద్గీతలో "యోగము" "విభాగము"నియు, ఋగ్వేదములో "బంధించు"దనియు అర్థములలో వాడబడినది. కాని యోగసూత్రప్రకారముగా "యోగము" జితేంద్రియ నిరోధమని పేర్కొనబడెను.

యోగములను చతుర్విధములుగా విభజింపవచ్చును. 1. మంత్రయోగము 2. లయయోగము. 3. హఠయోగము. 4.రాజయోగము. ఇట్టి చతుర్విధములైన యోగములలో పతంజలిది రాజయోగము. ఎందుకనగా అది చిత్తవృత్తి నిరోధము వలన సమాధిబొందు సాధనములను వివరముగా వికటీకరించెను. పతంజలి యోగసూత్రము క్రీ॥ పూ॥ రెండవ శతాబ్దమునకు చెందినదని కొందరు, నాల్గవ శతాబ్దమునకు చెందెనదని మరికొందరు అభిప్రాయపడిరి.

పతంజలి యోగతత్త్వము నాలుగుభాగములుగా విభజింపబడెను. 1. సమాధి. 2. సాధన. 3. విభూతి. 4. కైవల్యము. ఇందులో మొదటిది సమాధిలో లీనమగు పద్ధతిని వివరించును రావుననే దీనిని సమాధి పతిపుని పిలుతురు. సాధనపరధము క్రియా యోగములనూ తెలుపును. కాబట్టి దీనికి సాధన పతిపుని పేరు వచ్చెను. యోగధ్యానమునే అతీంద్రియ శక్తులను ఎట్లు పతనరుచుకోగలమో ఆ రీతిని వివరించునదే విభూతిపదము. చివరిది మాత్రము విముక్తి స్వరూప వివరణములను తెలుపును.

సాంఖ్య, యోగములపర్యాయ కొన్ని ముఖ్యభేదములున్నవి. అయినప్పటికి వీటి రెండింటికిగల సంబంధము చాలా నిగ్గు హితమైనదని చెప్పవచ్చును. కాబట్టి సాంఖ్యుల భావములను చాలావరకు యోగతత్త్వం నమ్మినది. యోగతత్త్వము చాలవరకు సాంఖ్యుల ప్రత్యక్షానుమాన శబ్దప్రమాణములను మూడింటిని జ్ఞానసాధనములుగా అంగీకరించెను. యోగతత్త్వము సాంఖ్యుల ఇరువదిఐదు తత్త్వములను అంగీకరిస్తూ, ఈశ్వరుడిని ఇరువదియారవ తత్త్వముగా ఒప్పుకొంటుంది. యోగాభ్యాసమువల్ల వివేకజ్ఞాన సముపార్జన కలుగుతుందని యోగశాస్త్ర వివరించును. అయితే మోక్షసిద్ధికి యిట్టి వివేకజ్ఞానము ఎంతో అవసరమన్న సాంఖ్య సిద్ధాంతమును యోగతత్త్వము అంగీకరించదు. యోగప్రాప్తికి మనో నిగ్రహమవసరమని కూడా యోగమంగీకరించును. భారతీయ తత్త్వశాస్త్రములోని ఆధ్యాత్మిక అనుభవములను పొందుటకు యోగాభ్యాసము చాలా అవసరము. దీనిని మిగిలిన తాత్త్విక సిద్ధాంతములు కూడా కున్నవి. ఉపనిషత్తులు, స్మృతి పురాణములు కూడా యోగాభ్యాసములను అంగీకరించినవి. అట్లువాకపోతే. బ్రహ్మ మూడు పురుషులుగా పేలుపడిన యోగి సిద్ధాంతములు అసంస్కృతములైన ధ్యాన తదితర విధానములుగా ఉండిపోగా వాటిని సంస్కరించి పతంజలి శాస్త్ర నిర్మాణమొనర్చి వలసిన అగత్యము ఏర్పడెను. మనిషి చిత్త శుద్ధిని కలిగియుండినంతవరకు తత్త్వశాస్త్రమును సంబంధించిన ఏ విషయమునయ

—ఆర్. వెంకటరెడ్డి

నను సరిగా అవగాహన చేసుకొనలేము. కాబట్టి హృదయ శుద్ధిలేనిదే తత్త్వశాస్త్రములోని సూక్ష్మ సత్యములను అవగాహన చేసుకోలేము.

యోగమనస్తత్త్వ సిద్ధాంతము

సాంఖ్య తత్త్వమను మహత్తు అనబడినదే యోగమునందు చిత్తమనీ, వేదాంతమున బుద్ధియని పలుకబడుటలు చెప్పబడెను. బుద్ధి, అహంకారము, మనస్సు అను ఈ మూడు చిత్తములోనివేయని భావింపబడెను. ప్రపంచములోని వస్తుగుణ భేదములననుసరించి చిత్తము రకరకములపాత్రలను పొందును. చిత్తమెప్పుడు మారుచున్న మన జ్ఞానములో మార్పురాదు దీనికి గల కారణము ఆత్మ మారకపోవడమేనని చెప్పవచ్చును. ప్రకృతియొక్క ప్రథమోత్పత్తి ఫలము చిత్తము. దీనిలో సత్వగుణము సహజముగా రజస్తమోగుణములను అణచివేయును. చిత్తము అచేతనమయినప్పటికి సన్నిధాన విశేషమగు ఆత్మ ప్రతిబింబము వలన చైతన్యము గలుగును. దీనివల్ల మనకు తెలియునదే మనగా చిత్తము పురుషునకు సన్నిహిత సంబంధమున్నట్లుగా స్పష్టమగుచున్నది. చిత్తము సర్వ వ్యాపకత్వమును గలిగియున్నదను అభిప్రాయములో సాంఖ్యులు ఏకీభవింపరు. కాని యోగతత్త్వ ప్రకారముగా చిత్తము సర్వ వ్యాపకత్వమును గలిగియున్నదేగాని యోగి సర్వజ్ఞుడగుటకు వీలు లేదనును. ముఖ్యముగా చెప్పవలెనన్న చిత్తము ఆకాశమువలె సర్వ వ్యాపకమై వుండి.

చిత్త వృత్తులను ఐదు భాగములుగా విభజింపవచ్చును. 1. ప్రమాణము, 2. విపర్యయము, 3 వికల్పము, 4 నిద్ర. 5. స్మృతి.

1. ప్రత్యక్షానుమాన శబ్ద ప్రమాణములను మీ మూడు జ్ఞాన సాధనములను యోగతత్త్వము అంగీకరించెను. ఇదేవిధముగా ఈ మూడు జ్ఞాన సాధనములను సాంఖ్యతత్త్వము పేర్కొనెను.

2. విపర్యయమనునది యథార్థ జ్ఞానమనాలదు. ఇట్టి జ్ఞానమును నిర్మూలించి విశుద్ధభావములను గుర్తించవలెను. అందుకే ఇది కేవలము భ్రాంతి, అనుమానాస్పదము లలో కూడుకొని యున్నది.

3. వికల్పమనునది అర్థములేని వివిధ శబ్దముల సమిదాయమేనని చెప్పవచ్చును.

4. చిత్త వృత్తులలో నాల్గవది చిత్రము. చిత్తములో తమోగుణ భారాధిక్యముచేతనూ జాగ్రత్సుప్త వృత్తులపై ఆధారపడిన మానసికి వ్యాపారమే నిద్రయనబడెను. సుప్తులేని నిద్రను సుషుప్తియనికూడా యందురు. ఎవరైనా గాని సుఖప్రదముగా నిద్రించి నిద్రలేచిన తర్వాత "నేను గాఢ నిద్రపోయితిని" చెబుతారు. అయితే నిద్రించినపుడు మనకెట్టి నిద్రకలిగినదో మేల్కొన్న తరువాత చెప్పడమే స్మృతి అందురు. కాని కొందరు తత్త్వశాస్త్రజ్ఞులు మాత్రము యిట్టి నిద్రాస్మృతిని ఒప్పుకోరు. అనేక గాఢనిద్రలో చిత్తము పనిచేయదని వారి వాదము.

5. స్మృతి: మనకు గలిగిన పూర్వానుభవములను ఎట్టి మార్పులేకుండా మరల జ్ఞాపకమునకు దెచ్చుకోవడమే స్మృతి యనబడును. ఈ విధముగా ఐదే చిత్తవృత్తులున్నవని చెప్పుకోవచ్చును.

యోగాంగములు

యోగ సూత్రప్రకారము యోగాంగములు అష్టవిధములు 1. యమ. 2. నియమ. 3. ఆసన. 4. ప్రాణాయామ. 5. ప్రత్యాహార, 6. ధారణ. 7. ధ్యాన. 8. సమాధులు అను ఎనిమిదిని యోగాంగము లందురు. వీటిని క్రమమైన ఉపాసనతో అభ్యసించినప్పుడే మనకు యోగమను ప్రాప్తించును. తృష్ణను జయించుట వలననూ, నిరంతరాభ్యాస బలము వలననూ మన చిత్తవృత్తులను అణచివేయ వీలగునని పతంజలి యోగము చెబుతుంది. అందుకే పతంజలి యోగమును, చిత్త వృత్తి నిరోధమంటాము. కాని వ్యాసుడు మాత్రము సమాధినే యోగమంటాడు. నిరంతరాభ్యాసము చేతనూ, వైరాగ్య సాధనము వల్లను మనకు యోగము సిద్ధించును. యోగసిద్ధివల్లనే దూరదృష్టి శ్రవణము, పరిచిత్తజ్ఞాన ప్రవేశము మున్నగునవి ప్రాప్తించును. లోలత, చపలబుద్ధి గలవారికి యోగము సిద్ధించదు.

1. యమ. అ. అహింస. ఆ. సత్య ప్రియత్వము, ఇ. అస్తేయ. ఈ. బ్రహ్మచర్యము. ఉ. అపరిగ్రహములు అను ఈ ఐదు కూడియమము అగును."సర్వదా సర్వదా సర్వ భూతానామ్ అనభిద్రోహ." అని యోగభాష్యమునందు స్పష్టముగా చెప్పబడెను. అనగా ఎల్లప్పుడు ఎల్లప్రదేశములందు అన్నిజీవులయెడ ద్వేషము లేకుండకుండుటే అహింసయొక్క ముఖ్యోద్దేశమని చెప్పవచ్చును. యమ నియమములలో ముఖ్యమైనదహింస యొక్కటనే చెప్పవచ్చును. మిగిలినవన్నియు దీనిలో అంతర్గతములైయున్నవి. అందుకే యోగశాస్త్రములో అహింసకు ఎక్కువ ప్రాధాన్యతయిచ్చబడినది. ఈ విషయముతో సాంఖ్య యోగ, బౌద్ధ, మరియు జైనదర్శనాలు ఏకీభవించును.

ఆ. యమ నియమములలో రెండవది సత్యము. ఎల్లప్పుడు సత్యమునే పలకవలెను. సత్యమునుగూర్చే ఆలోచింపవలెనని యోగసూత్రము చెప్పును.

ఇ. అస్తేయము యొక్క ముఖ్యోద్దేశమను ఇతరుల సంపత్తిని దురాక్రమణ చేయడము లేదా అనుచితరూపంగా అపహరించుట లేకుండుట అగును."సర్వదా సర్వదా సర్వ భూతానామ్ అనభిద్రోహ." అని యోగభాష్యమునందు స్పష్టముగా చెప్పబడెను. అనగా ఎల్లప్పుడు ఎల్లప్రదేశములందు అన్నిజీవులయెడ ద్వేషము లేకుండకుండుటే అహింసయొక్క ముఖ్యోద్దేశమని చెప్పవచ్చును. యమ నియమములలో ముఖ్యమైనదహింస యొక్కటనే చెప్పవచ్చును. మిగిలినవన్నియు దీనిలో అంతర్గతములైయున్నవి. అందుకే యోగశాస్త్రములో అహింసకు ఎక్కువ ప్రాధాన్యతయిచ్చబడినది. ఈ విషయముతో సాంఖ్య యోగ, బౌద్ధ, మరియు జైనదర్శనాలు ఏకీభవించును.

ఆ. యమ నియమములలో రెండవది సత్యము. ఎల్లప్పుడు సత్యమునే పలకవలెను. సత్యమునుగూర్చే ఆలోచింపవలెనని యోగసూత్రము చెప్పును.

ఇ. అస్తేయము యొక్క ముఖ్యోద్దేశమను ఇతరుల సంపత్తిని దురాక్రమణ చేయడము లేదా అనుచితరూపంగా అపహరించుట లేకుండుట అగును.

ఈ. బ్రహ్మచర్యము బ్రహ్మచర్యమనబడును. బ్రహ్మచర్యములో రతిక్రియ తప్పస్సరణ. వర్జ. స్త్రీలోలత. ఏకాంతవాసపరంతన యిత్యాదులువిసర్జనీయములు.

ఉ. పరిగ్రహ యమనియమము అపరిగ్రహము. అవసరమైన వస్తువులను ఇతరుల నుండి స్వీకరించకపోవడమే అపరిగ్రహము.

2. యోగాంగములలో రెండవది నియమము. అ. శుచి. ఆ. సంతోషము. ఇ. తపస్సు. ఈ. స్వాధ్యాయము. ఉ.ఈశ్వర ప్రణిధానము. దైవభక్తియను పీ ఐదు నియమములను సర్వజనులు తప్పక సత్యసింపవలసి యున్నది.

అ. శుచి రెండు విధములు: 1.బాహ్యశుద్ధి. 2. అంతశ్శుద్ధి. ఇందులో బాహ్యశుద్ధికంటే అంతశ్శుద్ధి చాలా ముఖ్యమైనది. ప్రతినిత్యము జలస్నానము చేయుట. రుచి మరియు శుచికరమైన భోజనపదార్థములను గైకొనుటవల్ల వచ్చునదే బాహ్యశుద్ధియనబడును. దయ, మైత్రి, సంతోష స్థయిర్యముల ద్వారా రాగద్వేష, అస్థిర, మాయ, అసూయ మున్నగు మలినములను చిత్తము నుండి తీసివేయడమే అంతశ్శుద్ధియనబడును. అందుకే పాపములను ద్వేషించి, మనమైత్రీ రహితులమై ఇతరుల దుఃఖముల నార్ద్రహృదయముతో స్వీకరించవలెను.

ఆ. ఇక పీ కష్టములేకుండా దానంతటదే సునాయాసముగా ప్రాప్తించే దానినే సంతోషమనెదరు.

ఇ. ఆకలిదప్పులను శీతోష్ణములను సహించుట, చాలా కాలమువరకు ఒకేరీతి మార్పుచేయుట,నిలబడుట, మౌనముదాల్చుట

(మిగతా 5వ పేజీలో)

ప్రాచీన భారతీయుల వలసరాజ్యాలు

ప్రాచీన భారతీయులు తమ పట్టణాన్ని సంస్కృతి, సత్యతలను అభివృద్ధి పరచి,తమదేశమునకేగాక విదేశములందు గూడ తమ నాగరికతను, సంస్కృతి, సత్యతలను వ్యాపింపజే

ఈవారం గ్రహబలం

16-11-75 నుండి 22-11-75 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, 1-9-1113/20 దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్.44.

గ్రహస్థితి

కేతువు మేషంలో.
కుజుడు మిథునంలో,
శని కర్కాటకంలో,
శుక్రుడు కన్యలో,
రాహువు, 20 వరకుబుధుడు తులలో
రవి, 20 నుండి బుధుడు వృశ్చికంలో
గురుడు మీనంలో
చంద్రుడు మీన. మేష, వృషభ, మిథునాల్లో

మేషం

(అశ్వని,భరణి, కృత్తిక 1. ఏప్రిల్ 15 మే 14 మధ్య పుట్టినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మెరుగు అవుతుందని చెప్పవచ్చు. ఈ వారమంతా మీచేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగానే ఉన్నా అదాయం అంతకన్నా హెచ్చుగా ఉండడంవల్ల మీరు ఏ కొంత మొత్తాన్నయిన నిలువచేసుకొనే అవకాశం కలుగుతుంది. ఇంతకాలము నిరుద్యోగులుగాఉన్నవారు తమకు నచ్చిన ఉద్యోగంలోనో, వృత్తిలోనో చేరిపోయే అవకాశం ఉంది. వృత్తి వ్యాపారాలు కూడా త్వరితగతిన అభివృద్ధిని సాధిస్తాయి రాజకీయ నాయకులు కష్టించి కృషిచేస్తూ సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. ప్రయాణాలు సుఖవంతంగాను ప్రయోజనకరంగాను, ఉంటాయని చెప్పవచ్చు.

కర్కాటకం

(పునర్వసు 4.పుష్యమి, ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టిన వారికి):-

క్రమ తప్పక పోయినా దానికి అనుగుణమైన ఫలితం లభిస్తూ ఉండడంవల్ల మీకేమీ బాధ అనిపించదు. అయితే మీరు మీ ఆరోగ్యం విషయంలో మాత్రం తగు ముందు జాగ్రత్తలు తీసుకొనక తప్పదు ఉద్యోగులు తమపై అధికారులవల్లహాటలాకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకొనవలసి యుంటుంది. వృత్తి వ్యాపారాలలో కూడా ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి కాని వాటిని ఎక్కువ శ్రమ లేకుండానే పరిష్కరించి వేయగల్గుతారు. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. అదాయానికి మించిన ఖర్చులు ఎదురు చూస్తూ ఉండడంవల్ల మీరు జాగ్రత్తలుకలిగి ఉండవలసి ఉంటుంది. ఈ విషయంలో మీకు ఆరోగ్యం ఒక హెచ్చరిక చేస్తుంది.

సింహం

(మఘ, పుబ్బ ఉత్తర 1. ఆగస్టు 15- సెప్టెంబరు 14 మధ్య పుట్టిన వారికి):

మీకీ వారంలో ఏ ముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని సోమ మంగళ వారాలలోనే ముగించివేయు ప్రయత్నించడం మంచిది మిగతా దినాలు మీకు అంతగా అనుకూలించకపోవచ్చు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పైఅధికారుల మాటలకు చాతుర్యంతో పై అధికారుల మెప్పును పొందుతారు. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనడానికి కష్టించి పనిచేసి విజయాన్ని సాధించు కొనగల్గుతారు.

కన్య

(ఉత్తర 2.3.4. హస్త. చిత్త 1.2 సెప్టెంబర్ 15-అక్టోబర్ 14 మధ్య పుట్టినవారికి)

ఉద్యోగాలలోఅభివృద్ధికై మీరుచేస్తున్న ప్రయత్నాలు శుక్ర, శనివారాలలో మీకు శుభ ఫలితాలను సాధించి పెట్టగల వీలున్నది. మీరుతలపెట్టుకున్న ముఖ్యకార్య క్రమాలుకూడా ఈ సమయంలోనే విజయ వంతంకాగలుగుతాయి. ఈ విషయంలో ఉన్నతస్థాయిగల వ్యక్తులు సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినియగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగానేఉన్నా మీకు అవసరమైనడబ్బు ఏదోరీతిగా సకాలంలో మీచేతికి అందుతుంది. ప్రయాణాలు కొంతశ్రమ కలిగించినా చివరికి శుభ ఫలితాలను లభింపజేస్తాయి.

తుల

(చిత్త 3.4. స్వాతి విశాఖ 1.2.3 అక్టోబరు 15-నవంబర్ 14 మధ్యపుట్టిన వారికి)

సోమ. మంగళవారాలలో మాత్రం మీచేతికి కొంతడబ్బుఅందుతుంది. దానిని మీరు పొదుపుగా వాడుకొనడం అవసరం లేకుంటే వారాంతానికి మీరు కొంతడబ్బు ఇబ్బందిని ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. మీరుతలపెట్టుకున్న కార్యకలాపాలలో విజయం సాధించడానికై మీరు కష్టించి పనిచేయవలసియుంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు తమపై అధికారులవల్ల మాటరాకుండా తగుజాగ్రతలో మెలగిడం అవసరం. వృత్తివ్యాపారాల్లో ఏవోసమస్యలు ఎదురౌతూనే ఉంటాయి ప్రయాణాలు అంతగాప్రయోజనాన్ని కలిగించలేకపోవచ్చు. ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ. జ్యేష్ఠనవంబరు15 డిసెంబరు 14 మధ్యపుట్టిన వారికి)

ఈ వారమంతా మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. అయినా మీరు ఆశించినంతటి సత్ఫలితాలను సాధించుకొనగల అవకాశం ఉండదు. అయితే ఈ విషయంలో మీరు ఏమాత్రమూ నిస్పృహ చెందవలసిన పనిలేదు. మీ కృషి వెంటనే కాకపోయినా ఆలస్యంగానైనా ఫలిస్తుంది. ప్రస్తుతం మీ ఆర్థికపరిస్థితి మీకుసామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు విపరీతంగా ఉంటాయి. ఆదాయమార్గాలు అచ్చితంగా ఉండవు. అందువల్ల మీరు జాగ్రత్తలికంగా అందోళనకు గురికావడం జరగవచ్చు. బుధ గురువారాలలో మీకేవైనా శుభవార్తలందే వీలున్నది.

ధనుస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ. 1. డిసెంబరు15-జనవరి13మధ్యపుట్టినవారికి)

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా శుక్ర శని వారాలలోనిజయవంతంకాగల్గుతా.యికొన్నిసమయాలలోమీకు మీబంధువర్గంలో తగవాలు వచ్చే సూచనలున్నాయి. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పైఅధికారుల వల్లమాట రాకుండా తగు జాగ్రత్తతో మెలగడం అవసరం. వృత్తి వ్యాపారాలలో కూడా ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థి వర్గాల ఎత్తుగడలపట్ల అప్రమత్తంగా మెలగడం అవసరం మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2.3.4. శ్రవణం. ధనిష్ఠ 1. 2 జనవరి 14 ఫిబ్రవరి 14 మధ్య పుట్టిన వారికి)

మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. శుక్ర శనివారాలలో మీ చేతికి అధికమైన మొత్తాలలోడబ్బుఅందుతుంది. మీకుటుంబ సభ్యులలో వ్యక్తులకై విలువైన వస్తువులను కొనుగోలు చేయగల్గుతారు. స్థిరాస్తిసంపాదన ప్రయత్నాలు కూడా నెరవేరుతాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు కూడా అనుకూల ఫలితాలనే ఇవ్వగల వీలున్నది. వృత్తి వ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు.

కుంభం

(ధనిష్ఠ 3.4. శతభిషం. పూర్వాభాద్ర 1.2.3. ఫిబ్రవరి 15 మార్చి 14 మధ్య పుట్టిన వారికి):-

మీరీవారంలో ఏ ముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని సోమమంగళ వారాలలోనే ముగించివేయు ప్రయత్నించడం అవసరం. మిగతాదినాలు మీ కంతగా అనుకూలించకపోవచ్చు. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగానేఉన్నా మీ ఆదాయం అంతకు మించే ఉండడంవల్ల మీకేమీ ఇబ్బంది అనిపించదు. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు త్వరలోనే అనుకూల ఫలితాలనీయగల వీలున్నది. రాజకీయ నాయకులు అధికారయుతమైన పదవులలో నియోగింపబడే వీలున్నది.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర. రేవతి మార్చి 15 ఏప్రిల్ 14 మధ్య పుట్టిన వారికి):-

మీరీవారంలో మీకు సంబంధించిన అన్ని ముఖ్యవిషయాలలోనూ చాలా జాగ్రత్తగానే వ్యవహరించవలసి యుంటుంది. ప్రస్తుతంలో మీరు చేసే ప్రయత్నాలన్నింటికీ ఏ వో అవరోధాలు ఏర్పడుతూనే ఉంటాయి. ఖర్చులు చాలా హెచ్చుగా ఉండటమూ, సరియైన సమయంలో చేతిలో తగినంత డబ్బులేక ఇబ్బంది పడటమూ జరుగవచ్చు ఉద్యోగాలలో ఉన్నవారు తమ పైఅధికారుల మెప్పును పొందడానికై కష్టించి పనిచేయవలసి యుంటుంది వృత్తి వ్యాపారాలలో కూడా ఏవో చిక్కులు ఎదురౌతూనే ఉంటాయి. అన్నిటిలో మీరు నిగ్రహంతో వ్యవహరించడం మాత్రం అవసరం.

రావెళ్ల వేంకటరామారావు గారి

అనల తల్పం

విశ్వ శ్రేయస్సు కోరునది కావ్యము. విశ్వజనీనగానే యొక ప్రత్యేక వ్యక్తియు, వర్గమును కాజాలదు. అనంత కోటికలలో నూగే బహుర్వర్ణవంతులతోపాటు అపేదసల ప్రవాహములో కొట్టుకుపోయే నిరుపేదలూ ఉన్నారు. సమాజములోని ఎగుడు దిగుడులు బాపి సమానతను సాధించుటలో ఇప్పటి ప్రధానోద్దేశ్యము. సాహిత్యము సమాజమును దర్పణమై-అందిలి లోటుపాటులను దిద్దుకొనుట కుపకరిస్తుంది.

కష్టాలలో, కలతలలో — చేదనలలో, రోదనలలో—నిండిన సామాన్యుడు. నిత్య దరిద్రుడు ఆధునిక కవితావస్తువు. వస్తువు యేదైనా తన ప్రతిభలో సర్వాంగ సుందరముగా, సహృదయ హృదయ రంజకముగా తీర్చిదిద్దగలిగినవాడు కవి.

ఒకవంక వ్యవసాయ క్షేత్రములోనూ, మరొకవంక సాహితీ క్షేత్రములోనూ పేలు తిరిగినవారు. పొలము దున్ని ధాన్యాలు పండించుటేగాక కలమునట్టి కావ్యరసాలు సృష్టించగల ప్రతిభావంతులు రావెళ్ళ వేంకట రామారావుగారు. వీరి 'అనల తల్పం' ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం.

'నరమారిక నరకాసుర పరికల్పిత
కరణాసిధారాకృతి తపస్సులు,
తరుణారుణ కిరణాలను పురిగొల్పి
నరమాలనే సంకల్పాలే' యీ 'అనల తల్పం' లోని కవితలు- అంటారు కవిగారు.

ఇందులో ప్రధానముగా సమాజము మరియు సామాన్యుని చిత్రీకరణ పాఠకుల నెంతగానో ఆకర్షిస్తాయి. ఈగేయ సంపుటి నామకరణములోనే యీవిషయము ప్రకటమౌతున్నది. ఆత్యుదయ కాంక్షియైన కవిచే 'అనలతల్పం' శయనించుట తద్దేశంపడడము. కాని అమాయకులై మోసపోయి పూలపాన్పుగా భ్రమించి, ప్రజలు శయనిస్తున్నది అనలతల్పమని ప్రజలను మేల్కొలిపి అపాయమునుండి రక్షించుట వీరి యుద్దేశ్యము.

ప్రకృతి గేయము 'వ్యేచ్ఛా గీతము'లో నిరుపేదల జీవితములోని హృదయ విదారక పరిస్థితిని

"కడుపు కూటి కక్కుర్తికి కన్నబిడ్డ
నమ్ముకునే
ఎడారి గుండెల దంతుల బిడారాల
గుడారాల
మూల్గుల్లో నగ్నగీత ముక్తకాలు విని
పించెను"

అని కనులముందా చిత్రాన్ని నిలుపుతారు.

గ్రాంథ్లు మొత్తము ఖర్చు చేయబడుతున్నా, పిట్టి పిట్టి చీలుతున్నందుకు పీలవుతూనే ఉన్నామంటారు. 'జన నివేదన'లో

"ఇది ఘోర కులపైర మదిమహా మత
ద్వేష
మెదియైన సంహారమే నాతల్లి ఎదజీల్చు
కలహమ్ము లే,
ఇది ఎదవి దాహమ్ము అది పచ్చి
మోసమ్ము
ఎదియైన నయవంచనే నా తల్లి సదన
మున దావాగ్ని లే!"

అని నేటి పరిస్థితుల పట్ల విచారము, అసంతృప్తి వ్యక్తపరచుచున్నారు. ఈ జనులార రండోయి." అని పిలుస్తారు. అప్పుడు పూర్ణప్రకసిత మానవత్వము తొలుని తీర్చి చిద్దగా

"రమ్మ సఖుడా! కలిసి పండుగ
నమ్ముదమ్ముగ జరుపుకొందము"

అని ఆహ్వానిస్తూ, "మానవ మనో మందిరాల పిమాళ్ళ మంగళకైకిని పునఃప్రతిష్ఠించుకొందాం." అని మంగళ దాయక సందేశము;సమాజ శ్రేయస్కరమైనదియునైన తన కోరికను తెలుపుతూ ఆహ్వానిస్తారు.

శ్రీ రావెళ్ళ వేంకట రామారావు గారు భావసంపద, భావసంపద పుష్కలముగా నున్నవారు. పదనములో నైనను గేయములోనైనను తన భావమును నిర్దుష్టమైన భాషలో సరళ సుందరముగా తీర్చివర్ణించగల వారు.

పాతికేళ్ళు పైబడిగా పనిగట్టుగా ప్రతికే స్వాతంత్ర్యాన్ని, కంచెదు చేసి మించిపోవుచున్న పత్రికలను చూసి వెల వెల బోయిన లేదుకొని పిట్టవలె పైవు నిశ్చాంతిస్తారు. పాట్టునకోరే జన సమాహాన్ని ఆహ్వానిస్తారు.

అమాయకుల మోసపుచ్చెడు విన్నప్పుల పేపము, చెలరేగే రాజకీయ తంత్రాల చిందరవందరలు ఇంకా ఎన్నెన్నో నేటి పరిస్థితులకు అద్దము పడుతుంది వీరి అనల తల్పం. ఇందులోని ప్రతి కవిత పఠితలకు ఉత్సాహోద్రేకాలను కలిగిస్తూ, అనలైన నవధారత నిర్మాణానికి ప్రోత్సాహము కలిగిస్తాయనిడము సత్య దూరము కాదు.

చైనాపురము రాచప్ప

పోతాడు. ఈ సందర్భములో

"రాయి దుప్పటా రాకెటు విసరిన-
గిట్టనివానిని కొట్టుటకే కదా!" అనే

కాళోజీ మాటలు గుర్తుకువస్తాయి.

నేను ఉద్యోగమొనర్చిన నిరుద్యోగ సమస్యను గూర్చి చెబుతూ.

"డిగ్రీల చెమ్కులకొటు దేంజరుగుచున్నగా
మారింది
ఉద్యోగం బెదురుగొర్రు ఈరి పోలిపే
రిలు దాటింది.
నిరుద్యోగ తుష్ట వ్యాధి దింపాదిగా
పెరుగుతోంది."

అని అంటాడు 'నిర్వచనోపనిషత్'లో.

ఒకచోట, గుడి చెలువల పైవత్తుపు గుణగానము సాగుతూ గర్భగుడిని ఆవినీతికి పునప్రతిష్ఠమరిగేవిధానము తెల్పుతూ.

"నైవేద్యం ధరలు పెరిగి
నక్షత్రా లంటుతోంది"

అని నూటిగా చెప్తారు.

జీర్ణయౌవనాన్ని సిద్ధమకరధ్వజం గురికలు నేవించి నలుపుతో జాగ్రత్తగా దేశంలోని ఆరిణ్యకంను జూచి "నాలుక చివరన నాట్యమాడే కాలానుగుణ్యపు మానవ విలువల కుతుకలు పాకేట్ల దార్శికప్రజుల జతుల పదునుకత్తులుఎగురుతున్నకానసం" అని అంటున్నారు.

ఇలాంటి సమయములో

"జలపట్టి తొట్లల్లో
స్థావరాలు చేసుకొన్న ఉలూకాలు
ఘూకరిస్తున్నాయి, బూకరిస్తున్నాయి
జడిపిస్తున్నాయి గుండె
జపము లేని సన్నాసుల్ని."

అని తాము యీసమాజములో చూసినంది చూసినట్లుగా, పాఠకునిలో నిలిచిపోవునట్లుగా చిత్రీకరించారు.

ఒకచోట నూటిగా, మరొక చోట వ్యంగ్యంగా ఈసమాజాన్ని యింతలి సమస్యల్ని అక్షర చిత్రాలుగా తీర్చిదిద్దినారు కవిగారు.

ఈ సమాజములో సామాన్యుని గృహస్థితినిగూర్చి చెబుతూ.

"పెద్దబ్బాయి ఏరీకపీజు పెగిలే వీలు
ఏలాగూ లేదు
పండుగరోజు బొత్తిగా నిండుకుంది
యిల్లంతా."

అని ఆ దైన్య సన్నివేశాన్ని ముందు నిలుపుతారు.

నేటికీ విజృంభిస్తూనే ఉన్న కట్నాలు—యిప్పటి నిరుద్యోగ సమస్యల పెనుగాలులకు బలి అయ్యే సామాన్యుని బలహీనతతోడి వేదన

"పిల్లదాని పెండ్లిబాధ పెరిగే కట్నం
బడుపు
పీకముంచి తొలగింది
ఎవరో పుణ్యాత్ముడు
ఎగిరేసుకు పోయాడు.
పిల్లవాడి ఉద్యోగం బెడదకూడ తీరింది
ఎదురుచూసి ఎదురుచూసి ఎండ్రికిసుతో
ముగిసింది."

వీరిదంతా 'గతి చప్పిన ప్రతుకు బాట పతితమైన వెతుకులాట', అందుకే ఆత్మకి (సామాన్యునికి) ముందుగానే

"తస్మాత్ జాగ్రత్త
తమాయించుకు నడుపు
అభినవ నరకాసుర సంహారములో
అగ్రగామివై నిలు." అంటూ హెచ్చరిస్తున్నాడు. 'అనలగీతం'లో,

"మిక్కుంటిని నైతం శక్తిలో
దిక్కురింద గల్గినవాడా!
.....
ద్విపాద పశువులాగ
దిన చర్యను నెమరేస్తున్న నరుడా!

అంటారు. అట్టి నిరంజనుడు, నిర్వాగ్యుడు అయిన సామాన్యుని,

"సామాజిక పెనుభారం
సహించి నిలుస్తున్న
అవనత శిరస్సుడా!
అధునాతన ఆదిశేషుడా!
అమృతంలో విషాతి భాగం
అనాదిగాడు ఏనాడూ అందలేదు."

అని పర్శిస్తారు. అపుడుమరి. వీరి (సామాన్యుల) గతి ఏనాడూ ఏ భాగ్యాలకూ నోచుకోదా? అయితే ఇక్కడ సామాన్యుడు అదిశేషునిగా భావింపడములో ఒక విశేషము. సామాజిక పెనుభారం మోస్తున్నవాడే అయినా విజృంభిస్తే విశ్వాన్ని సైతం తలక్రిందులుచేయగల సామర్థ్యము సామాన్యుడు. అందుకే 'సంకెళ్ళను పిడగొట్టుక - పమరాంగణ ప్రేక్షుల్లో సింగారై.. ..... ఆక్రమించాలిరా! అని అంటారు, లయిస్తుంది హింసా రతి. జయిస్తుంది విశ్వశాంతి' అనే విశ్వాసాన్ని కలిగిస్తారు.

"ఉత్తరా పర్జన్య దుర్దేయ శంఖమ్ము
ఎత్తరా పైట్టప్ప వాహినీ కేతనము."
కన్ పిల్లవాన్ని ఆహ్వానించే పాలి కే
అలో".....సల్లలిం సంపీడిత

మనులార రండోయి." అని పిలుస్తారు. అప్పుడు పూర్ణప్రకసిత మానవత్వము తొలుని తీర్చి చిద్దగా

"రమ్మ సఖుడా! కలిసి పండుగ
నమ్ముదమ్ముగ జరుపుకొందము"

అని ఆహ్వానిస్తూ, "మానవ మనో మందిరాల పిమాళ్ళ మంగళకైకిని పునఃప్రతిష్ఠించుకొందాం." అని మంగళ దాయక సందేశము;సమాజ శ్రేయస్కరమైనదియునైన తన కోరికను తెలుపుతూ ఆహ్వానిస్తారు.

శ్రీ రావెళ్ళ వేంకట రామారావు గారు భావసంపద, భావసంపద పుష్కలముగా నున్నవారు. పదనములో నైనను గేయములోనైనను తన భావమును నిర్దుష్టమైన భాషలో సరళ సుందరముగా తీర్చివర్ణించగల వారు.

పాతికేళ్ళు పైబడిగా పనిగట్టుగా ప్రతికే స్వాతంత్ర్యాన్ని, కంచెదు చేసి మించిపోవుచున్న పత్రికలను చూసి వెల వెల బోయిన లేదుకొని పిట్టవలె పైవు నిశ్చాంతిస్తారు. హెచ్చునకోరే జన సమాహాన్ని ఆహ్వానిస్తారు.

అమాయకుల మోసపుచ్చెడు విన్నప్పుల పేపము, చెలరేగే రాజకీయ తంత్రాల చిందరవందరలు ఇంకా ఎన్నెన్నో నేటి పరిస్థితులకు అద్దము పడుతుంది వీరి అనల తల్పం. ఇందులోని ప్రతి కవిత పఠితలకు ఉత్సాహోద్రేకాలను కలిగిస్తూ, అనలైన నవధారత నిర్మాణానికి ప్రోత్సాహము కలిగిస్తాయనిడము సత్య దూరము కాదు.

ప్రాచీనభారతీయుల వలసరాజ్యాలు

(శివ పేజీ తరువాయి)

కాలము సంపర్కము కలుగచేసుకొనియుండినది. ఇప్పటి భారతీయుల వైదిక సంప్రదాయములతో. బౌద్ధసాంప్రదాయములలో ఎన్నియో చిత్రనిర్మాణములు జరిగినవి. అనేకములగు దేవాలయములు విహారములు నిర్మింపబడినవి. చాలావరకు పాడయిపోయినవి. ఇంకను కొన్నిమిగిలియున్నవి. పదకొండవ శతాబ్దమువరకు ఈ వలస రాజ్యములందు భారతీయులు మహోన్నతమగు ప్రాబల్యమునుపొందిరి. ఈ ద్వీపమును విడ్డూర సంయమముగా పాలించిరి. పదకొండవ శతాబ్దమున విక్రమశీల విహారుమందుండిన అతిశుభను అభిమాన నామముగల దీపంకర శ్రీజ్ఞానుడు సుమత్రాను చెళ్ళి సర్వస్త్రీ వాదము నేర్పుకొనెను. పదమూడవ శతాబ్దమునసుమత్ర దేశీయులు సింహళమునుపై పండియాత్రను మెత్తిరి.

14వ శతాబ్దమునాటికి సుమత్రయందు మహమ్మదీయుల పలుకుబడి హెచ్చినది. మహమ్మదీయ మతములో చేరిన మిగతా హిందూపులును. బౌద్ధులును బలిద్వీప మును చేరుకొనిరి. సనాతన హిందూనాగరికత చిహ్నాము అప్పుడు సుమత్రయందు కానవచ్చుట యరుదు. కైలెండ్రులు మధ్యభాగాను జయించి యప్పుడు నద్యత మైన నిర్మాణములకు కర్తలయిరని తెలియుచున్నది. అన్యదేశములయందు కైలెండ్రులు కట్టించిన యుష్మలమైన నిర్మాణములవలనవారి వంశము యొక్కయు సుమత్రయొక్కయు కీర్తి ఇప్పటికిని సుస్థిరమై భారతీయ విజ్ఞానమునకు సాక్షి పన్ను తెల్పుచున్నది.

3. బలిద్వీపము.- జావాతోపాటు బలిద్వీపము కూడ హిందూమతమును స్వీకరించినది. ఇప్పటికీ ఇప్పుడు హిందూమతము ఏదో ఒకరూపములో నిలిచియున్నది. సుమత్ర జావాద్వీపములను మహమ్మదీయులు ఆక్రమించుకొనుట తరువాత తమమతములందు అభిమానముగల హైందవులు, బౌద్ధులు చాలాకాలము పరమ ఇప్పుడు చేటుకొనిరి. ఈ బలిద్వీపమును పాలించుచుండిరి. బౌద్ధమతావలంబులలో హిందూ మతాచారములు కలిసి ఇప్పుడు కానవచ్చుచున్నవి.

భారతదేశమునందును. ఈ వలస రాజ్యములయందు శిల్పచిత్రములలో గాన వచ్చు నాగరికతయు సమాజమునకు మీ దీ భాగమున పట్టము లేకపోవుటయు మొదలగు విషయములవలన కళాపరిమర్షకులకు కలుగుచున్న సందేహములు బలిద్వీపమును సందర్శించి కాలమునందే తీర్చవలసి యున్నది. భారతీయులు సంబంధము కలుగచేసిన కాలమునందే ఈద్వీపములో భారతీయులకు సంబంధము ఏర్పడినది. ఈద్వీపమందు మొదట హిందూ మతము ప్రచారమునకు వచ్చెను. ఆ తరువాత బౌద్ధమతము వ్యాపించినను హిందూ మతమందు ప్రజలకు కలిగిన నమ్మకము పూర్తిలేదు. సుమారు పదవ శతాబ్దమున జావా మహమ్మదీయులు మతము స్వీకరించుటచే దేవాలయములందు హిందూ, బౌద్ధమతాచారములు సమసరించి పూజలజరుగకపోయినను హిందూ నాగరికతయొక్క చిహ్నములు మాత్రము ఇప్పటికిని సంపూర్ణముగ నిలిచియున్నవి. జావాప్రజలు హిందూ తత్వమునుక్కు తత్వమును దాగుగా గ్రహించుటలో దీనికి కారణము. కొన్నితాత్కాణములను చూచిన యెడల నీ విషయము దాగుగా వ్యక్తమగును.

మన పురాణములందు కానబడుపేరులు జావాయందు ఇప్పటికిని వాడుకయందున్నవి. ఈద్వీపమున నెత్తైన పర్వతము "స్మేరు". అని పిలువబడుచున్నది. ఇది పురాణ ప్రసిద్ధమగు "మేరు" పర్వతమును జ్ఞాపకము తెచ్చుచున్నది. అర్జున, ద్రుప ((ద్రుపా) కపి అను పర్వతములు కూడా ఇప్పటికలవు. పర్వ జావాయందు "సెరయు" (సరయు) అనునది కలదు. ఇప్పటికిని ఇప్పటి రాజులు సంస్కృత పదములగు రాజు, ప్రభు (ప్రభు) పాపతి, (పాపతి). అధిపతి (అధిపతి). అర్య (అర్య) అను పేర్లు పిలువబడుచుండును. మంత్రి, పతి ధ్యక్ష. (అధ్యక్ష) వాడో (వాదన) ఉద్యోగులలో కొందరు సూర్య పుత్ర. సూర్యనిత. శాస్త్రవిద్గ పేర్లనిచ్చుట వారి పద్ధతిని పెట్టుకొనుచుండును. జావావారి పూర్వభాషపేరు "దాసకవి" ఇది "భాష" "కవి"యను రెండు పదములు కూడిక ఈ భాషయందు హిందూ గ్రంథములేరుబడు కొన్ని మాట్లలో వ్రాయబడినవి. పూర్వము సంస్కృత వ్యాకరణము,బౌద్ధ పదము మొదలగునవి నేర్చుకొనుట కిప్పటికి ఇతర దేశీయులు వచ్చుచుండిరట. హిందూదేశమునుండికూడా హైందవశాస్త్రములను నేర్చుకొనుటకు కొందరిపట్టికి వచ్చినటుల సందర్శనములకలవు. రామాయణ, మహాభారత వీరులనినజావారికి ఇప్పటికిని గౌరవముపొచ్చు. నాట్యము నందును, నాటకములందును, హిందూ వీరులు వేషములను ధరించి, వారి చరిత్రము నభినయించి జావా ప్రజలు ఆనందించుచుందురు.

భారతయుద్ధము. (భారతయుద్ధము) నందలి వీరులు తమ ద్వీపములందే పుట్టి పెరిగినటుల జావా ప్రజలు భావించుచుండిరి. బౌద్ధుల శకయుగమునకు కారకులైన "అశోక" యిప్పటికి క్రీ. తరువాత 78 సంవత్సరమున పట్టెననియు చెప్పుకొందరు. ఈ కథలు తప్ప హిందువులు ఇప్పటికి మొదట వచ్చుటను గూర్చి చెప్పుటకు జావాయందుగాని, భారతదేశమునందుగాని చెప్పదగు ఆధారములును కానరాలేదు. దక్షిణదేశమందును, జావాయందును లభించిన శాసనములును, తూర్పు జావారాజుల చరిత్రమును తెలియచేయు "నాగకేతాగమ" అను గ్రంథము వలనను, తరువాత నీ రెండు దేశములకు కలిగిన సంపర్కమును మాత్రము తెలియచేయుచున్నవి.

సుమత్రా జావాద్వీపములు హైందవ వలస రాజ్యములలో మిగులపేరు పడిన వైనను ఈతూర్పు ప్రాంతమందలిమొదట సంస్కృతశాసనము అప్పుడుగాకబోర్నియో ద్వీపమందు లభించుట చిత్రముగనున్నది. పశ్చిమ జావాయందు క్రీ. శ. 450 సంవత్సరాల నాటి శిలాశాసనము నాలుగులభించినది "తాయుమా"యను నగరమున పూర్వపర్యుడను హిందూరాజు పాలించు చుండెనని స్పష్టపడినవి. ఈశాసనములను బోలియున్నవి. జావారాజులయొక్క యుపనిషత్తు రాజుల యొక్కయు,పల్లవుల యొక్కయు నామాంతరమున "వర్మ" శబ్దము కానవచ్చుచున్నది. కావున ఇప్పటి రాజులు పల్లవుల వంశములవారో యుండవచ్చును. ఈద్వీపమందు వైదిక, బౌద్ధ సంప్రదాయములలోపాటుపరలోకజ్ఞానప్రకరణకలదు

అలాగుంటే తమ దేశాలలోకంటె చాలా ఆలస్యంగా — దాదాపు ఇటీవలనే స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి గొరంతలు కొండంతలుచేసి పెద్దప్రచారం చేస్తున్నారు. తమదేశాలలో రాజకీయరంగంలో కొన్ని మార్పులతో వ్రాయబడినవి. పూర్వము సంస్కృత వ్యాకరణము,బౌద్ధ పదము మొదలగునవి నేర్చుకొనుట కిప్పటికి ఇతర దేశీయులు వచ్చుచుండిరట. హిందూదేశమునుండికూడా హైందవశాస్త్రములను నేర్చుకొనుటకు కొందరిపట్టికి వచ్చినటుల సందర్శనములకలవు. రామాయణ, మహాభారత వీరులనినజావారికి ఇప్పటికిని గౌరవముపొచ్చు. నాట్యము నందును, నాటకములందును, హిందూ వీరులు వేషములను ధరించి, వారి చరిత్రము నభినయించి జావా ప్రజలు ఆనందించుచుందురు.

భారతయుద్ధము. (భారతయుద్ధము) నందలి వీరులు తమ ద్వీపములందే పుట్టి పెరిగినటుల జావా ప్రజలు భావించుచుండిరి. బౌద్ధుల శకయుగమునకు కారకులైన "అశోక" యిప్పటికి క్రీ. తరువాత 78 సంవత్సరమున వచ్చెననియు చెప్పుకొందరు. ఈ కథలు తప్ప హిందువులు ఇప్పటికి మొదట వచ్చుటను గూర్చి చెప్పుటకు జావాయందుగాని, భారతదేశమునందుగాని చెప్పదగు ఆధారములును కానరాలేదు. దక్షిణదేశమందును, జావాయందును లభించిన శాసనములును, తూర్పు జావారాజుల చరిత్రమును తెలియచేయు "నాగకేతాగమ" అను గ్రంథము వలనను, తరువాత నీ రెండు దేశములకు కలిగిన సంపర్కమును మాత్రము తెలియచేయుచున్నవి.

సుమత్రా జావాద్వీపములు హైందవ వలస రాజ్యములలో మిగులపేరు పడిన వైనను ఈతూర్పు ప్రాంతమందలిమొదట సంస్కృతశాసనము అప్పుడుగాకబోర్నియో ద్వీపమందు లభించుట చిత్రముగనున్నది. పశ్చిమ జావాయందు క్రీ. శ. 450 సంవత్సరాల నాటి శిలాశాసనము నాలుగులభించినది "తాయుమా"యను నగరమున పూర్వపర్యుడను హిందూరాజు పాలించు చుండెనని స్పష్టపడినవి. ఈశాసనములను బోలియున్నవి. జావారాజులయొక్క యుపనిషత్తు రాజుల యొక్కయు,పల్లవుల యొక్కయు నామాంతరమున "వర్మ" శబ్దము కానవచ్చుచున్నది. కావున ఇప్పటి రాజులు పల్లవుల వంశములవారో యుండవచ్చును. ఈద్వీపమందు వైదిక, బౌద్ధ సంప్రదాయములలోపాటుపరలోకజ్ఞానప్రకరణకలదు

వర్ధమానదేశాలపై పాశ్చాత్యవార్తాసంస్థల దుష్ప్రచారం

సామ్రాజ్యవాదానికి అంతిమ పుడిపులు వచ్చాయి. కాని పశ్చిమ దేశాలలోని కొన్ని వార్తా సంస్థలు ఇంకా ఇప్పటికీ శ్వేత జాతీయుల ఆధిక్యతనునిలబెట్టడానికి, సామ్రాజ్యవాదులకు ఊపిరి పోయ్యడానికి తంటాలు పడుతున్నాయి. భారతదేశం తమ దేశంలో అంతర్యాగమైన గోవాను విదేశీపాలననుంచి విముక్తిచేస్తే భారత దేశం సామ్రాజ్య విస్తరణకు పూనుకొన్నదని వాదు దుష్ప్రచారాలు. వాటు ఇతర దేశాలలోని తమ సైన

పతంజలి యోగతత్వము

(3వ పేజీతరువాయి)

పొందడంద్వారా మనకు ఇప్పటికి ప్రకటించి తెలియదోపడమనునికి తమస్సులో కొట్టుకుని యున్నవి.

ఈ. ఎల్లప్పుడు శాస్త్రపఠనము, సంతోషజనకమగు స్వాధ్యాయమనబడును. యోగము నిత్యనియమగోచరమగు వీనిని ప్రతిక్షణము అనుష్ఠింపవలెను. ఈ నియమాలన్నియు మనలను ఇహపరసుఖవాంఛ నశింపక శుద్ధవైరాగ్యము కలుగును.

